# అధ్యాయం 5

## ప్రభుత్వ ఉపాధి అంశాలు

5.1 పరిచయం

5.1.01

ప్రభుత్వ ఉపాధి అంశంలో తెలంగాణా ప్రాంతంలోని నివాసితుల ప్రయోజనాలను కాపాడేందుకు గల డిమాండు మూలం పాతదే. ఇది 1919 సంవత్సరానికి ముందర, హైదరాబాద్ నిజాం ఒక ఫర్మాన్(శాసనం)ను జారీ చేశారు. ప్రభుత్వ సర్వీసులలో రిక్రూట్‌మెంట్ కోసం ఒక నివాసిత అర్హతను కల్పించడం దీని ఉద్దేశం. ఇక మీదట ముల్కిరూల్స్‌గా పేర్కొనబడే నియమావళిలోను లేదా ఇతర చట్టాలలో పొందుపర్చిన నివాసిత అర్హత అంశం క్రమరహిత నేపథ్యంతో 1947–1975 కాలంలో రాజకీయ, రాజ్యాంగ, న్యాయపరమైన సంఘటనల ప్రభావం ఈ అంశాన్ని మరింత సంక్లిష్టంగా మారింది. ప్రభుత్వరంగంలోని నియామకాల విషయంలో తెలంగాణా ప్రాంతంలో గల వివక్షతను అర్థం చేసుకొని, దీనిని అత్యంత భావావేశపూరిత అంశంగా రూపాంతరం చెందుతున్నది. ప్రభుత్వ ఉపాధి, విద్యాసంస్థలలో రిజర్వేషను విషయాన్ని ఏ విధంగా రూపొందించారు అనే అంశాన్ని తెలుసుకోవడానికి అలాగే రాష్ట్రప్రభుత్వం తీసుకొనిన పలు నిర్ణయాలు, చర్యల అమలును విశ్లేషించడానికి వీలుగా ఈ విషయంపై సాంకేతిక అధ్యయనాన్ని చేపట్టాలని కమిటీ నిర్ణయించింది. తగురీతిగా పరిశీలించిన తరువాత, కమిటీ అధ్యయనం పనిని సీనియర్ రిటైర్డు ఐఎఎస్ అధికారి, ప్రస్తుతం న్యూఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ రెగ్యులేషన్ & కాంపిటీషన్‌కు డైరెక్టర్ జనరల్‌గా వున్న శ్రీముఖేష్‌కాకేర్‌కు అప్పగించింది.

5.1.02

ప్రాథమిక అవగాహనను పొందే క్రమంలో, ఇతర విషయాలతో పాటు కమిటీ రాజకీయ పార్టీలు, ఎన్‌జిఓలు, న్యాయవాదులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సహా భాగస్వాములందరితో విస్తృతస్థాయి సంప్రదింపులను జరిపింది. ఈ అధ్యాయంలోని పర్యాలోచనలు కనుగొనిన అంశాలు కమిటీకి సమర్పించిన వివిధ విజ్ఞాపనలు, రాష్ట్రస్థాయిలో సంబంధిత వర్గాలతో జరిపిన పరస్పర చర్చలు సందర్భంగాను, జిల్లాలు, గ్రామాలకు కమిటీ చేసిన సందర్శనల కాలంలో చేసిన విశ్లేషణ, నిపుణులచే ఇవ్వబడిన నివేదికల ఆధారంగా ఉన్నాయి.

5.2 ముల్కి రూల్స్‌కు సంబంధించి రాజ్యాంగపరమైన, పరిపాలక, న్యాయపరమైన సంఘటనలు, ప్రభుత్వ ఉపాధిలో నివాసిత అర్హత అంశం.

5.2.01

ముల్కి రూల్స్ ("రూల్స్"), 1919–1959, 1337 హెచ్, రంజాన్ 25వ తేదీగల (1919 సంవత్సరానికి తత్సమానం) నిజాంఫర్మాన్‌ను పాటించడం కోసం జారీచేసిన హైదరాబాద్ సివిల్ సర్వీస్ రెగ్యులేషన్స్‌లో భాగంగా ముల్కిరూల్స్‌ను పొందుపర్చడమైంది. ఉర్దూభాషలో ముల్కి అంటే జాతి అని అర్థం. నివాసితులను 'ముల్కిలు'గా నిర్దేశింపబడతారు. ముల్కిరూల్స్ ప్రభుత్వ ఉపాధికి సంబంధించి 'నివాసితుల' ప్రయోజనాన్ని కాపాడేందుకు విధానాన్ని రూపొందించింది. ఈ నియమావళిలోని 39వ పరిచ్ఛేధంలోని అనుబంధం–ఎన్ ప్రకారం ఒక వ్యక్తిని ముల్కిగా పేర్కొనబడాలంటే...

జననం ద్వారా అతను హైదరాబాద్ రాష్ట్ర పౌరుడై ఉండటం లేదా హైదరాబాద్ రాష్ట్రంలో నివసించడం ద్వారా అతను ముల్కిగా ఉండటానికి అర్హత పొంది ఉండటం లేదా అతను జన్మించే సమయానికి అతని తండ్రి ప్రభుత్వ సర్వీసులో 15 సంవత్సరాల సర్వీసును పూర్తిచేసి ఉండటం, లేదా ఆమె ముల్కిగా ఉన్న వ్యక్తికి భార్యగా ఉండటం.

5.2.02

ఒక వ్యక్తి జననం ద్వారా హైదరాబాద్ రాష్ట్ర పౌరుడుగా పరిగణించడం జరిగింది. అయితే అతను జన్మించిన సమయంలో అతని తండ్రి ముల్కిగా ఉండాలి.

5.2.03

ఒక వ్యక్తిని ముల్కిగా పరిగణించగలిగే ఇతర అదనపు అర్హతా ప్రమాణాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

ఒక వ్యక్తి అతను హైదరాబాద్ రాష్ట్రంలో 15 సంవత్సరాల పాటు శాశ్వత నివాసితునిగా ఉండి, అతని నివాస ప్రదేశానికి తిరిగి వెళ్లే ఆలోచనను విరమించుకొన్నట్లుగాను, అందుకు సంబంధించి మేజిస్ట్రేట్‌చే ధృవీకరించిన నిర్ణీతఫారంలో ఒక అఫడవిట్‌ను పొందిఉన్నట్లయితే అతనిని ముల్కిగా పిలువబడతారు.

ఒక ముల్కి మహిళ ఒక ముల్కియేతర వ్యక్తిని వివాహం చేసుకొని హైదరాబాద్ రాష్ట్రంలో నివసించడాన్ని కొనసాగించినట్లయితే, ముల్కిగా ఉంటున్నందుకు ఆమెకు లభించిన హక్కులు ఏవిధంగాను ప్రభావితం కావు.

ఒక ముల్కి మహిళ ఒక ముల్కియేతర వ్యక్తితో వివాహం తర్వాత హైదరాబాద్ రాష్ట్రం వెలుపల నివసించడం, అయితే ఆమె భర్త మరణం తరువాత లేదా విడాకులు తీసుకొన్న తరువాత హైదరాబాద్ రాష్ట్రంలో నివసించడానికి వెనుకకు వచ్చినట్లయితే అపుడు ఆమెను ముల్కిగా పరిగణించడం జరుగుతుంది. ఏమైనప్పటికీ ఇతరవిధంగా ఈ నియమావళిలో అనుమతించినపుడు తప్పితే, ఆమె పిల్లలు ముల్కియేతరులుగా కొనసాగుతారు.

5.2.04

సంబంధిత జిల్లాల తాలూకాదార్లకు ముల్కి ధృవపత్రాలను జారీచేసే అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ధృవపత్రం కోసం దరఖాస్తుదారుడు నిర్ణీతఫారంలో దరఖాస్తులో తెలిపిన విషయాలు వాస్తవమైనవని, నిజమైనవనే ప్రమాణ ప్రకటనతో పాటుగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుదారుడు కొన్ని ప్రశ్నలకు సమాధానాలను సమకూర్చవలసిన ఆవశ్యకత ఉంది. వాటిలో కొన్ని ఈ క్రింది విధంగా ఉన్నాయి.

దరఖాస్తుదారుడు ఎక్కడ జన్మించారు?

హైదరాబాద్ రాష్ట్రంలో అతను నివసించడానికి ముందు ఎక్కడ నివసించారు? అతని తండ్రి, తాత జన్మించిన ప్రదేశం, జాతీయత.

దరఖాస్తుదారుని తండ్రి విద్యను అభ్యసించిన ప్రదేశం.

దరఖాస్తుదారుడు జన్మించిన సమయంలోను, అతను 21వ సంవత్సరం పూర్తి చేసుకొంటున్న తరువాతి సమయంలోను దరఖాస్తుదారుని తండ్రి ఎక్కడ నివసిస్తున్నారు?

5.2.05

దరఖాస్తులో పేర్కొనిన ఏవేని విషయాలు అసత్యమైనవిగాను లేదా తప్పుడివి గాను కనుగొనినట్లయితే దరఖాస్తుదారునిపై చర్య తీసుకోవడమవుతుంది. ఇందులో ఎ) ముల్కి ధృవపత్రం రద్దు బి) అట్టి వ్యక్తి తండ్రి లేదా భర్త యొక్క ముల్కి ధృవపత్రాల రద్దు చేరిఉంటాయి. ముల్కి ధృవపత్రాన్ని కలిగివున్న వ్యక్తి మాన్యశ్రీ నిజాం ప్రభువు పట్ల లేదా హైదరాబాద్ ప్రభుత్వం పట్ల రాజభక్తి లేని వ్యక్తిగా కనుగొనినట్లయితే లేదా హైదరాబాద్ ప్రభుత్వ ప్రయోజనాలకు నష్టపర్చేవిధ:గా రాజకీయ పార్టీలతో ప్రత్యక్ష లేదా పరోక్ష సంబంధాలను కలిగివున్న సందర్భంలోను కూడా ముల్కి ధృవపత్రాన్ని రద్దు చేయడమవుతుంది. అందువల్ల, వాస్తవ ముల్కిరూల్స్ జాతీయత నియమావళులకు అనుగుణంగా వుండి, జననం, సంతతి దీర్ఘకాలిక నివాసం (15 సంవత్సరాలు) – అనే మూడు ప్రత్యేక అర్హతా ప్రమాణాల సమ్మేళనంలో ఆ ప్రాంతంలోని వాస్తవ / దీర్ఘకాలికంగా నివసిస్తున్న నివాసితుల ప్రయోజనం కోసం పొందుపర్చబడినాయి. 1949 నవంబరులో

నిజాం మరొక ఫర్మాన్ ద్వారా ప్రభుత్వం క్రింద పదవుల నియామక ఉద్దేశాల కోసం ముల్కి రూల్స్‌కు సంబంధించిన నిబంధనలను నిర్ధారించడం జరిగింది.

5.2.06

ముల్కి రూల్స్ స్థానంలో చేసిన పలు శాసనాలు.

భారత రాజ్యాంగం 1950, జనవరి 26వ తేదీ నుండి అమలులోకి వచ్చింది. ప్రభుత్వరంగం క్రింద ఉపాధిని కల్పించే అంశంలో ప్రాథమిక హక్కులకు హామీనిస్తున్న సందర్భంలో రాజ్యాంగ పరిషత్తు వివిధ రాష్ట్రాలు / ప్రాంతాల అభివృద్ధిలో గల అసమానతలను గుర్తించి, రాజ్యాంగం ప్రారంభానికి సరిగ్గాముందు అమలులోకి వచ్చేట్టి ఏదేని శాసనం ద్వారా రాష్ట్రం పరిధిలోపు నివాసం ప్రాతిపదికపై కల్పించే ఉపాధి విషయంలో రక్షణను కొనసాగించడం అనివార్యమని అభిప్రాయపడటం జరిగింది. రాజ్యాంగంలోని 35(బి) పరిశ్ఛేధం అట్టి శాసనాల కొనసాగింపుకు వీలు కల్పిస్తుంది. అందువల్ల దరిమిలా మొత్తం హైదరాబాద్ రాష్ట్రం పరిధిలోపు ప్రభుత్వ ఉపాధిలో నివాస అంశానికి సంబంధించి అవసరతలుగా నిర్ణయించినట్టి ముల్కిరూల్స్‌ను వర్తింపులో ఉంచి 35(బి) పరిశ్ఛేధం ద్వారా వాటి అమలును కొనసాగించడం జరిగింది. ఆ తరువాత అవి 35(బి) పరిశ్ఛేధం అవసరతలకు అనుగుణంగా వుండేందుకు వీలుగా అమలు, వర్తింపు చేయడానికి హైదరాబాద్ ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్రింద వివరించిన విధంగా హైదరాబాద్ సివిల్ సర్వీసు రెగ్యులేషన్స్‌లోని అనుబంధం-ఎన్‌లో వివరణగా చేర్చడం జరిగింది.

వివరణ: పై ముల్కి రూల్స్‌ను హైదరాబాద్ ప్రభుత్వ ప్రధాన పరిపాలన శాఖ ద్వారా జారీచేసిన క్రింది సర్క్యులర్ లేఖలు, ప్రకటనలో ఇమిడి వున్న వివరణలో కలయికగా చదువుకోవాలి.

5.2.07

1950, జూన్ 14వ తేదీగల సర్క్యులర్ లేఖలలో, సంక్షిప్తంగా ఈ విధంగా తెలియచేయడమైంది.

"ప్రభుత్వం ముల్కి రూల్స్‌కు సంబంధించి 35వ పరిశ్ఛేధంలోని (బి) ఖండం ద్వారా వర్తింపులో వుంచి భారత రాజ్యాంగంతో వైరుధ్యంగా వున్న మేరకు విముక్తి చేయడమవుతున్నదని సలహా ఇవ్వడమైంది. అందువల్ల జననం, సంతతి అంశాలకు సంబంధించిన అర్హతలను నిర్ణయించినట్టి మేరకు ముల్కి రూల్స్ ద్వారా పొందుపర్చిన నిబంధనలను అమలులో లేకుండా వుంచడం అవసరం".

1951, సెప్టెంబర్ 18వ తేదీ గల మరొక సర్క్యులర్‌లో "ప్రస్తుతం వున్న ముల్కిరూల్స్‌లో నిర్ణయించిన 15 సంవత్సరాల నివాస కాలపరిమితి"ని హైదరాబాద్ రాష్ట్రంలో శాశ్వత నివాసం వుంటూ కొనసాగిన సందర్భంలో విద్య లేదా వైద్యపరమైన ఉద్దేశాల కోసం రాష్ట్రం వెలుపల గడిపిన కాలపరిమితులను ఈ 15 సంవత్సరాల కాలపరిమితిలో 'అంతరాయం'గా లెక్కించకూడదనే మినహాయింపు నిబంధనతో కొనసాగించాలని' ప్రభుత్వం నిర్ణయించిందని తెలియచేయడమయింది.

5.2.08

ఆ విధంగా వర్తింపులో ఉంచిన / సవరించిన ముల్కిరూల్స్‌లో ప్రస్తుతం జననం, సంతతి అర్హతాప్రమాణాలు వర్తింపులో లేవు. హైదరాబాద్ రాష్ట్రంలో 15 సంవత్సరాలు అంతరాయం లేని నివాసం అనే ఏకైక అర్హతాప్రమాణం వర్తింపులో వుంది.

5.2.09

1955 సంవత్సరంలో హైదరాబాద్ రాజ్‌ప్రముఖ్ రాష్ట్రప్రభుత్వం క్రింద ఉపాధి ఉద్దేశాల కోసం నివాసానికి సంబంధించి నిర్దిష్టపర్చే అంశం, ఇతర విషయాలు, నిబంధనలపై గల మునుపటి అన్ని నియమావళులు, ఉత్తరువులను అధిక్రమణ చేస్తూ హైదరాబాద్ జనరల్ రిక్రూట్‌మెంట్ రూల్స్‌ను రూపొందించారు.

5.2.10

ఈ నియమావళిని రాజ్యాంగంలోని 309వ పరిశ్ఛేధానికి మినహాయింపు నిబంధన క్రింద చేసి 9-11-1955 తేదీ

గల ప్రకటన నెం. 279/జిఏడి/19/జి.ఎస్.ఆర్.సి/52 ద్వారా జారీ చేయడమయింది. రాష్ట్రం క్రింద ఒక పదవిలో నియామకం కోసం అర్హతగా వుంటున్న 15 సంవత్సరాల నివాసం అర్హతను ఈ నియమావళి పునరుద్ధాటించింది. నియమావళిలోని 35వ అనుసూచిలో హైదరాబాద్ సివిల్ సర్వీసు రెగ్యులేషన్స్‌లోని అనుబంధం-ఎన్‌లో వున్న నియమావళిని మాత్రమే తిరిగి పొందుపర్చడమయింంది. ఈ జనరల్ రిక్రూట్‌మెంట్ రూల్స్ ముల్కిరూల్స్‌ను అధిక్రమణ చేశాయా? రాజ్యాంగంలోని 35(బి) పరిశ్ఛేధం ద్వారా అది అమలులోకి వచ్చినపుడు ముల్కిరూల్స్‌ను వర్తింపులో వుంచి కొనసాగించడమయింది. ఈ వాస్తవం దృష్ట్యా, ముల్కిరూల్స్‌ను పార్లమెంటు ద్వారా మాత్రమే మార్పులు చేర్పులు, సవరించడం లేదా రద్దుపర్చడం చేయబడి వుండాలి. ఏదేని రాష్ట్ర శాసనం ద్వారా చేసిన ఏదేని సవరణ లేదా మార్పులు చేర్పులు అమలులో ఉండవు. ఆ విధంగా 1955లో రాజ్‌ప్రముఖ్‌చే చేయబడిన ఈ నియమావళి 309వ పరిశ్ఛేధానికి మినహాయింపు నిబంధన క్రింద చేసినప్పటికీ చెల్లుబాటు అయ్యే విధంగా చేశారని చెప్పలేం. అందువల్ల ముల్కిరూల్స్ అవి వున్న విధంగానే వాటి వర్తింపు కొనసాగుతుంది.

5.2.11

ఈ పరిస్థితులలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చింది. 1.11.1956వ తేదీన, తెలంగాణ ప్రాంతాన్ని కొత్త రాష్ట్రంలో చేర్చడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అయితే, కొత్త రాష్ట్రాలు అమలులోకి రావడానికి ముందు అమలులో వున్న ఏదేని చట్టం, ఆ చట్టం వర్తించే ప్రదేశాలకు సంబంధించి అమలులో వుండడం, కొనసాగేందుకు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 119వ విభాగం వీలు కల్పిస్తున్నది. ఈ నిబంధన ప్రభావం వల్ల, మూడు వివిధ రాష్ట్రాలకు వర్తించే మూడు భాషాప్రయుక్త భాగాలన్నింటిలో అవి మునుపటి హైదరాబాద్ రాష్ట్రంలో భాగాలైన కారణంగా ముల్కి నియమావళి నిరంతరం అమలులో ఉంటుంది. అయితే, 119వ విభాగం లేకపోయినప్పటికీ, రాజ్యాంగంలోని 35(బి) పరిశ్ఛేధాన్ని అనుసరించి ముల్కి నియమావళి కొనసాగి ఉండేది. 1.11.1956వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలులోకి వచ్చిన తరువాత కూడా ముల్కి నియమావళి అమలులో ఉన్నదని మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

5.3 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ (ఎస్ఆర్‌సి)

5.3.01

1948-1956ల మధ్య భారత యూనియన్‌లో హైదరాబాద్ రాష్ట్రం ఒక ప్రత్యేక రాష్ట్రంగానే మిగిలిపోయింది. అందుచేత, ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో రాష్ట్రంలోని నివాసితుల కోసం రిజర్వేషన్ అంశం ఈ కాలంలో రాష్ట్రం యొక్క అంతర్గత విధాన నిర్ణయం ఉన్నది. అయితే, మద్రాసు ప్రెసిడెన్సీ నుండి నాన్-ముల్కీలపై 1952-53లో జరిగిన మొట్టమొదటి ముల్కీ ఉద్యమం ద్వారా ఇప్పటికే ఈ అంశం ఒక నిరంతర ప్రక్రియగా మారింది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ (ఎస్ఆర్‌సి) తెలంగాణ ప్రాంత పునర్వ్యవస్థీకరణ, ఎస్.ఆర్.సి. ఏర్పాటుకు సంబంధించిన వివిధ అభిమతాలను చురుకుగా చర్చించడం ప్రారంభించినపుడు ప్రాంతీయ అంశానికి సంబంధించిన విషయాన్ని ఈ ఉద్యమం మరింతగా బలపరచింది. విశాలాంధ్ర ఏర్పాటుకు సంబంధించిన కోస్తా ఆంధ్ర ప్రజల డిమాండుకు ఈ చర్చ కొత్త ప్రోత్సాహాన్ని ఇచ్చింది.

5.3.02

విశాలాంధ్రకు సంబంధించిన వారి అన్వేషణలో, తెలంగాణా ప్రయోజనాల పరిరక్షణకు ఆంధ్రనాయకులు హామీపూరిత రక్షణచర్యలను రూపొందించడం జరిగింది. కాంగ్రెస్ అధిష్టానం 1956, ఫిబ్రవరి 20వ తేదీన కొత్త ఢిల్లీలో రెండు ప్రాంతాల నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేసింది. తెలంగాణాకు కొన్ని రక్షణ చర్యలను సమకూర్చడం ద్వారా

విశాలాంధ్రను ఏర్పాటు చేయడానికి ఈ సమావేశంలో ఒక ఒప్పందం కుదుర్చుకోవడమయింది. 1956, నవంబర్1వ తేదీన ఏకీకృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం చేసినట్టి ఈ ఒప్పందాన్ని 'పెద్ద మనుషుల ఒప్పందం'గా పేర్కొనడమయింది.

4. ఐబిడ్: ఈ విషయంలో సవివరమైన చర్చ కోసం దయచేసి 1వ అధ్యాయాన్ని చూడండి.

5.4 1956, పెద్ద మనుషుల ఒప్పందం:

5.4.01

1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడానికి ముందు తెలంగాణ, ఆంధ్రనాయకుల మధ్య ఆంధ్రప్రదేశ్ పెద్ద మనుషుల ఒప్పందం (1956) కుదుర్చుకోవడం జరిగింది. తెలంగాణపై వివక్షణను నివారించే ఉద్దేశ్యంతో ఈ ఒప్పందం రక్షణ చర్యలను సమకూర్చింది. అధికార భాగస్వామ్యం, ప్రభుత్వ ఉద్యోగాలు విద్యాసంస్థలలో రిజర్వేషన్ కోసం స్థిర నివాస నియమావళి, వివిధ ప్రాంతాలకు సంబంధించిన ఖర్చుల పంపిణీ విషయంలో తెలంగాణా ప్రజలకు హామీ ఇచ్చేందుకు ఈ ఒప్పందాన్ని ఉద్దేశించడమయింది.

5.4.02

ఐదు సంవత్సరాల తాత్కాలిక కాలపరిమితి కోసం, సబార్డినేటు సర్వీసుల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి తెలంగాణా ప్రాంతాన్ని ఒకే యూనిట్‌గా పరిగణించడమవుతుంది. ముల్కి నియమావళిలో నిర్దిష్టపరిచిన స్థిరనివాస షరతులను సంతృప్తి పరచినట్టి అట్టి ప్రజల కోసం ఖాళీలను రిజర్వు చేయడమవుతుంది. తెలంగాణా ప్రాంత ప్రజల భయాలను పోగొట్టేందుకు, తమ నివాస స్థలం ప్రాతిపదికపై ఉద్యోగాలను పొందే ప్రయోజనాన్ని వారికి రిజర్వు చేసే ఉద్దేశ్యంతో ఇరుప్రాంతాల సీనియర్ నాయకులు పెద్ద మనుషుల ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగింది. ఐదు సంవత్సరాల తాత్కాలిక నిబంధనను చేయడమయింది. తద్వారా, సబార్డినేటు సర్వీసుల 5.ఐబిడ్: ఈ విషయంలో సవివరణ చర్చ కోసం 1వ అధ్యాయాన్ని చూడండి. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినంతవరకు తెలంగాణా ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణించడమవుతుంది. ఇప్పటికే ప్రస్తుతమున్న హైదరాబాద్ సివిల్ సర్వీసు నిబంధనలలో పేర్కొన్న స్థిరనివాస షరతులను (ముల్కి నియమావళి) సంతృప్తి పరిచే ప్రజల కోసం దీనిని రిజర్వు చేయడమయింది.

5.5 పెద్ద మనుషుల ఒప్పందం, రాజ్యాంగ సవరణ

5.5.01

ఈ దశలో, ఒప్పందంలోని కొన్ని నిబంధనలకు చట్టబద్ధమైన గుర్తింపును ఇవ్వడంలో కేంద్రప్రభుత్వం సానుకూల పాత్ర పోషించిందన్న విషయాన్ని పేర్కొనవలసి ఉంది. రాజ్యాంగంలోని 371వ పరిచ్ఛేధంలో అవసరమైన రాజ్యాంగ సవరణ చేయడం ద్వారా పెద్ద మనుషుల ఒప్పందంలోని నిబంధనలకు పార్లమెంటు చట్టబద్ధమైన గుర్తింపును ఇచ్చింది. ఇతర విషయాలతో పాటు, 1956 రాజ్యాంగ (ఏడవ సవరణ) చట్టం, 371 అనే ఒక కొత్త పరిచ్ఛేదాన్ని చేర్చడమయింది. అందులోని సంబంధిత భాగం ఈ క్రిందివిధంగా ఉన్నది.

5.6 371వ పరిచ్ఛేధం: ఆంధ్రప్రదేశ్, పంజాబ్, బొంబాయి రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక నిబంధన:

5.6.01

ఈ రాజ్యాంగంలో ఏమి ఉన్నప్పటికీ దానితో సంబంధం లేకుండా, రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, ప్రభుత్వ వ్యవహార నియమావళిలోనూ రాష్ట్ర శాసనసభ కార్యవిధాన నియమావళిలోనూ చేయవలసి వున్న సవరణల కోసం, ప్రాంతీయ కమిటీలు సక్రమంగా పనిచేసేటట్లు చూడడానికి గవర్నర్ యొక్క ఏదేని ప్రత్యేక బాధ్యత కోసం శాసనసభలోని ప్రాంతీయ కమిటీలను ఏర్పాటు చేయవచ్చు. విధానాలను నిర్ధారించవచ్చు.

5.7 1957, ప్రభుత్వ ఉపాధి నివాసాన్ని బట్టి ఆవశ్యకత చట్టం, చట్టం క్రింద చేసిన నియమావళి:5.7.01

రాజ్యాంగంలోని 16(3), 35(ఎ) పరిచ్ఛేదాలను, కొన్ని ప్రాంతాలలోని ప్రభుత్వ ఉపాధికి సంబంధించిన వివిధ వర్గాలకు సంబంధించి నివాసం విషయంలో ఆవశ్యకత కోసం, ఏదేని అట్టి ఆవశ్యకతను నిర్దిష్టపరుస్తున్న ప్రస్తుత చట్టాలను రద్దు చేయడానికి ఉన్న ప్రత్యేక నిబంధనలను పురస్కరించుకొని, భారత ప్రభుత్వం, 1957, ప్రభుత్వ ఉపాధి (నివాసాన్ని బట్టి ఆవశ్యకత) చట్టాన్ని, 1959, ప్రభుత్వ ఉపాధి (నివాసాన్ని బట్టి ఆవశ్యకత) నియమావళిని రూపొందించింది.

5.8 రాజ్యాంగంలోని 16, 35 పరిచ్ఛేదాలు, 1957, ప్రభుత్వ ఉపాధి (నివాసాన్ని బట్టి ఆవశ్యకత) చట్టం:

5.8.01

రాష్ట్రంలో ఉపాధి లేదా ఏదేని పదవికి నియామకం వంటి విషయాలలో పౌరులందరికీ సమాన అవకాశాలను కల్పించడానికి భారత రాజ్యాంగంలోని 16వ పరిచ్ఛేదం (ఈ దిగువ పేర్కొన్నట్లుగా) వీలు కల్పిస్తున్నది. స్త్రీ, పురుష భేదం, మతం, తెగ, కులం, వంశానుక్రమం జన్మస్థలం, నివాసస్థలం లేదా వీటిలోని ఏవేని కారణాలపై ఏదేని విచక్షణను పరిచ్ఛేదంలోని (2)వ ఉపఖండం ఖచ్చితంగా నిషేధిస్తున్నది. ప్రతి పదవి లేదా ఉపాధి భారత పౌరులందరికీ అందుబాటులో ఉండేటట్లు, లభ్యమయ్యేటట్లుగాను, భారతదేశపు ఒక ప్రాంతంలో వున్న పదవి లేదా ఉపాధి భారతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా లభ్యమయ్యేటట్లు చేయడమే ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశ్యం. అయితే, ఇప్పుడు (3)వ ఉపఖండం ఒక మినహాయింపును ఇస్తున్నది. అట్టి ఉపాధి లేదా నియామకానికి ముందు, ఆ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని ఉపాధికి పూర్వ పరిస్థితుల విషయంలో రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం పరిధిలోని నివాసాన్ని బట్టి ఏదేని ఆవశ్యకతను నిర్దిష్టపరుస్తున్న ప్రత్యేక కేసుకు సంబంధించి పార్లమెంటు చట్టం చేయడానికి ఈ ఖండం వీలు కల్పిస్తున్నది.

5.9 16వ పరిచ్ఛేదం – ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలు.

1. రాష్ట్రంలోని ఏదేని పదవికి ఉపాధికల్పన లేదా నియామకానికి సంబంధించిన విషయాలలో పౌరులందరికీ సమాన అవకాశాలు ఉండాలి.

2. రాష్ట్రంలోని ఏదేని ఉద్యోగం లేదా పదవి విషయంలో, మతం, తెగ, కులం, స్త్రీ, పురుష భేదం, వంశానుక్రమం, జన్మస్థలం, నివాసస్థలం లేదా వీటిలో ఏదేని కారణంపై మాత్రమే ఏ పౌరుని అనర్హునిగా చేయరాదు లేదా ఇందు నిమిత్తం వారిపై విచక్షణ చూపకూడదు.

3. ఈ పరిచ్ఛేదంలో ఏమి ఉన్నప్పటికీ, అట్టి ఉపాధి లేదా నియామకానికి ముందు ప్రభుత్వ పరిధిలోని పదవికి ఉద్యోగం లేదా నియామకానికి సంబంధించిన ఒక వర్గం లేదా వర్గాల విషయంలో లేదా రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంత పరిధిలోని ఏదేని స్థానిక లేదా ఇతర అధికార వర్గం విషయంలోనూ, ఆ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం పరిధిలోని నివాసానికి సంబంధించిన ఏదేని ఆవశ్యవకత విషయంలో నిర్దిష్టపరుస్తున్న ఏదేని చట్టాన్ని రూపొందించడాన్ని పార్లమెంటు నివారించాలి.

5.9.01

భారత రాజ్యాంగంలోని 35(ఎ) పరిచ్ఛేదం, కేవలం పార్లమెంట్ ద్వారా మాత్రమే ఉపాధి కోసం నివాస అర్హతను కల్పించే అధికారం ఇస్తున్నది. రాష్ట్రాల శాసన సభలకు ఈ అవకాశాన్ని నిరాకరిస్తున్నది. రాజ్యాంగంలోని 16(3), 35(ఎ) పరిచ్ఛేదాల రీత్యా పార్లమెంటుకు లభ్యమైన అధికారాలను పురస్కరించుకుని 1957, ప్రభుత్వ ఉపాధి (నివాసాన్ని బట్టి ఆవశ్యకత) చట్టాన్ని, 1959, ప్రభుత్వ ఉపాధి (నివాసాన్ని బట్టి ఆవశ్యకత) నియమావళికి (ఇకమీదట, కచ్చితంగా "చట్టం"గా పేర్కొనడమవుతుంది) రూపొందించడమయింది. ఈ చట్టం (మరియు నియమావళి) 1959, మార్చి 21వ తేదీన అమలులోకి వచ్చింది. కొన్ని ప్రాంతాలలోని ప్రభుత్వ ఉపాధులకు సంబంధించిన కొన్ని వర్గాలకు సంబంధించి

నివాసాన్ని బట్టి ఆవశ్యకత కోసం ప్రత్యేక నిబంధనలకు, ఏదేని అట్టి ఆవశ్యకతను నిర్దిష్టపరుస్తున్న ప్రస్తుతమున్న చట్టాలను రద్దు చేయడానికి ఈ చట్టం వీలు కల్పించింది. తిరిగి రూపొందించినట్టి సంబంధిత చట్టంలోని 2,3 విభాగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

5.10 నివాసం విషయంలో ఆవశ్యకతలను నిర్దిష్టపరుస్తున్న ప్రస్తుతమున్న చట్టాలను రద్దు చేయడం.

ఈ చట్టాన్ని అమలు చేసిన మీదట, ప్రభుత్వ పరిధజలో లేదా ఆ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం పరిధిలోని ఏదేని స్థానిక లేదా ఇతర అధికార వర్గం పరిధిలోని పదవికి ఉపాధి లేదా నియామకానికి సంబంధించిన వర్గం లేదా వర్గాలకు సంబంధించి అట్టి ఉపాధి లేదా నియామకానికి ముందు వాటిలో నివాసం విషయంలో ఏదేని నియామకాన్ని నిర్దిష్టపరుస్తూ రాజ్యాంగంలోని 35వ పరిచ్ఛేదం (బి) ఖండం రీత్యా ఏదేని రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో అప్పటికి అమలులో వున్న ఏదేని చట్టాన్ని ఇందుమూలంగా రద్దుపర్చడమవుతుంది.

5.11 వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ ఉపాధికి సంబంధించిన కొన్ని వర్గాల విషయంలో నియమావళికి రూపొందించే అధికారం.

1. కేంద్రప్రభుత్వం, అధికారిక గెటిట్‌లో ప్రచురించడం ద్వారా ఈ క్రింది సర్వీసులకు నియామకాల విషయంలో నిర్దిష్ట నియమావళిని రూపొందించవచ్చు.

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఏదేని సబార్డినేట్ సర్వీసు లేదా పదవి లేదా,

బి) హిమాచల్ ప్రదేశ్, మణిపూర్ లేదా త్రిపుర అడ్మినిస్ట్రేటరు అధికార పరిధిలోని ఏదేని సబార్డినేట్ సర్వీసు లేదా పదవి లేదా...

సి) ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతంలోని లేదా హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్ లేదా త్రిపుర వంటి కేంద్రపాలిత ప్రాంతాలలోని ఏదేని స్థానిక అధికార వర్గం (కంటోన్మెంట్ బోర్డు కాకుండా ఇతరత్రా) పరిధిలోని ఏదేని సర్వీసు లేదా పదవి.

అట్టి నియామకానికి ముందు సందర్భాన్ని బట్టి, తెలంగాణా ప్రాంతం లేదా ఆయా కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని నివాసం విషయంలో ఏదేని ఆవశ్యకత.

2. ఈ విభాగంలో

ఎ) "సబార్డినేటు సర్వీసు లేదా పదవి" అంటే, అధికారిక గెజిట్‌లో ప్రకటించనట్టి నియామకాలకు సంబంధించిన ఏదేని సర్వీసు లేదా పదవి అని అర్థం. అయితే ఇందులో తహసిల్దార్లకు సంబంధించిన ఏదేని సర్వీసులో చేరి ఉంటాయి.

బి) "తెలంగాణ ప్రాంతం"లో, 1956 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం (1956లో 37వ చట్టం) లోని 3వ విభాగపు (1)వ ఉపవిభాగంలో నిర్దిష్టపరచిన అన్ని ప్రదేశాలు చేరి ఉంటాయి.

5.11.01

చట్టంలోని 2,3 విభాగాలు, తమ సంయుక్త కార్యాచరణలో సంకీర్ణ ప్రభావాన్ని కలిగి ఉన్నది. ఈ విషయాన్ని చట్టంలో నిర్దిష్టంగా పేర్కొనలేదు. అయితే, చట్టంలోని 2వ విభాగం. రాజ్యాంగంలోని 35(బి) ఖండం వల్ల నిర్వహణలో వున్న ముల్కి నియమావళి అమలును రద్దు చేస్తున్నది. చట్టం, 1959, మార్చి నుండి అమలులోకి వచ్చిన వెంటనే ముల్కీ నియమావళి వెంటనే రద్దయింది. అయితే, చట్టంలోని 3వ విభాగం నియమావళిలోని 3వ నియమంలో ముల్కీ నియమావళిలో పేర్కొన్న నివాసాన్ని బట్టి 15 సంవత్సరాలు ఆవశ్యకత అనే అంశం తిరిగి అమలులోకి తీసుకువచ్చింది. 3వ విభాగం, దాని క్రింద రూపొందించిన అన్ని నియమాలు 15 సంవత్సరాల పాటు అంటే, 1974, మార్చి వరకు అమలులో ఉన్నాయి. అయితే 1957 ప్రభుత్వ ఉపాధి (నివాసాన్ని బట్టి ఆవశ్యకత) చట్టంలోని 1959, ప్రభుత్వ ఉపాధి (నివాసాన్ని బట్టి ఆవశ్యకత) నియమావళిలోని 3వ నియమంతో సహా), 2వ విభాగం, కూడా 1969, 1972 సంవత్సరాల మధ్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన రెండు తీర్పులు, (ఫుల్‌బెంచి) భారత సుప్రీంకోర్టు ఇచ్చిన రెండు తీర్పులకు సంబంధించిన

విషయాంశాలుగా రూపొందాయి. ఈ రెండు అంశాలు, 1969లో "తెలంగాణ" ఉద్యమం, 1972లో "జై ఆంధ్ర" ఉద్యమం వంటి రెండు విరుద్ధ రాజకీయ ఉద్యమాలకు ప్రేరణ కలిగించి ఉండి ఉంటాయి.

5.12 సిబ్బంది, శిక్షణ శాఖతో సంప్రదింపులు

5.12.01

ఈ అంశంపై కమిటీ, కొత్త ఢిల్లీలోని ప్రజా ఇబ్బందులు, పింఛన్లు, సిబ్బంది మంత్రిత్వ శాఖలోని సిబ్బంది, శిక్షణ శాఖతో కూడ సంప్రదించి, 21.9.2010 తేదీ గల డి.ఓ.లేఖ నెం.28020/1/2010 – సిబ్బంది (సి) ద్వారా పరిస్థితిని గురించి ఈ క్రింది విధంగా తెలియచేసింది.

2. ఈ విషయంలో, రాష్ట్రంలోని ఏదేని పదవికి ఉపాధి లేదా నియామకానికి సంబంధించిన విషయాలలో పౌరులందరికీ సమాన అవకాశాలను కల్పించడానికి భారత రాజ్యాంగంలోని 16(1), (2) పరిచ్ఛేదం వీలు కల్పిస్తున్నది. అంతేకాక, మతం, తెగ, కులం, స్త్రీ, పురుష బేధం, వంశానుక్రమం, జన్మస్థలం, నివాసం లేదా వీటిలో ఏదేని ఒక కారణంపై ఏ పౌరుడుని అనర్హునిగా చేయరాదు లేదా రాష్ట్రంలోని ఏదేని ఉపాధి లేదా పదవి విషయంలో విచక్షణ చూపరాదు.

3. డిఓపిటికి సంబంధించినంతవరకు ఏదేని కేంద్ర సర్వీసు లేదా పదవికి నియామకం కోసం ఒక అభ్యర్థి (ఎ) భారతదేశ పౌరుడు లేదా (బి) నేపాల్ లేదా భూటాన్ పౌరుడు లేదా (సి) భారతదేశంలో శాశ్వతంగా స్థిరపడే ఉద్దేశ్యంతో 1-1-1962 తేదికి ముందు భారతదేశానికి వచ్చిన టిబెటన్ శరణార్థి లేదా (డి) భారతదేశంలో శాశ్వతంగా స్థిరపడే ఉద్దేశ్యంతో పాకిస్థాన్, బర్మా, శ్రీలంక, తూర్పు ఆఫ్రికా దేశాల నుండి వచ్చిన భారతీయుడు అయి వుండాలని 01-03-1977 తేదీ గల ఈ శాఖ తీర్మానం నెం.15014/3(ఎస్)/76 – సిబ్బంది (బి)లో తెలియచేయడమయింది. అంతేకాకుండా (బి) నుండి (డి) కేటగిరీలకు చెందిన ఒక అభ్యర్థి, కేంద్రప్రభుత్వం అర్హతా ధృవపత్రం జారీ చేసిన వ్యక్తి అయి వుండాలి. ఈ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు భారత విదేశీ సర్వీసుల నియామకానికి అర్హులు కారు. తదుపరి, ఎవరి విషయంలో అర్హతా ధృవపత్రం అవసరమో ఆ అభ్యర్థిని యుపిఎస్సి లేదా ఇతర రిక్రూటింగ్ అధికార వర్గం నిర్వహించే పరీక్ష లేదా ఇంటర్వ్యూకు అనుమతించవచ్చు. అయితే నియామకపు అవకాశాన్ని, కేంద్రప్రభుత్వం అవసరమైన అర్హతాధృవపత్రాన్ని జారీచేసిన తరువాత మాత్రమే ఇవ్వదగును.

4. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినంతవరకు, ఈ విషయంలో డిఓపిటి ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదు. రాజ్యాంగ నిబంధనల ద్వారా ఈ నిబంధనలను వివరిస్తూ అపెక్స్ కోర్టు వివిధ తీర్పులను వర్తింపచేయడమవుతుంది.

5.13 1969లోని 8 సూత్రాల కార్యక్రమం

5.13.01

తెలంగాణ ప్రాంతంలో విద్య, ఉపాధి అవకాశాల అభివృద్ధికి, తెలంగాణా అభివృద్ధి కార్యక్రమాన్ని నియతకాలికంగా సమీక్షించడానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక ఉన్నతాధికార తెలంగాణా అభివృద్ధి సంఘంతో సహా ప్రణాళికా అమలు సంఘాలను ఏర్పాటు చేయడానికి 8 సూత్రాల పథకాన్ని ప్రతిపాదించడమయింది. కార్యక్రమంలోని 6వ సూత్రం ఈ క్రింది విధంగా తెలియచేస్తుంది. "తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రజలకు అనుకూలంగా ప్రభుత్వ ఉపాధి విషయంలో సముచిత రాజ్యాంగ రక్షణలు సమకూర్చే సాధ్యతను "న్యాయవేత్తల సంఘంతో సంప్రదించి కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నది". ఈ ప్రకటన ఒప్పందంతో కేంద్రం, రెండు కమిటీలను నియమించింది.

ప్రభుత్వ ఉపాధి విషయంలో తెలంగాణ ప్రాంత ప్రజలకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడం కోసం చర్యలు సూచించడానికి మునుపటి జస్టిస్ కె.ఎన్.వాంఛూ అధ్యక్షతన న్యాయవేత్తల సంఘం.

తెలంగాణ రెవెన్యూ మిగుళ్లను మదింపు చేయడానికి జస్టిస్ భార్గవ అధ్యక్షతన సంఘం అయితే 8 సూత్రాల కార్యక్రమాన్ని అమలుపరిచేవారు లేక అమలు కాకుండానే మరుగున పడిపోయింది. కొంతకాలం ఉద్యమం, కొనసాగింది. రాష్ట్రంలో

## 1972 లో 5-సూత్రాల పథకం

5.14.01 8-సూత్రాల కార్యక్రమం విఫలమైన తరువాత ప్రభుత్వం 1972లో 5-సూత్రాల పథకాన్ని ప్రతిపాదించింది. ప్రభుత్వ ఉపాధిలో రిజర్వేషన్‌కు సంబంధించి ఈ పథకంలోకి కీలక అంశాలు క్రింది విధంగా వున్నాయి:

- ముల్కి నియమావళిలోని నివాస అర్హత తెలంగాణ ప్రాంతంలోని నాన్-గజిటెడ్ పదవులు, తహసీల్‌దార్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పదవులకు సంబంధించిన రిక్రూట్‌మెంట్ ప్రయోజనాలకు మాత్రమే వర్తిస్తుంది. 1956, నవంబర్ 1వ తేదీనాటి నాన్-గజిటెడ్‌గా వుండి, దరిమిలా గజిటెడ్ పదవులైనట్టి వారికి కూడ వర్తిస్తుంది. అయినప్పటికీ, సచివాలయం వంటి సమిష్టి కార్యాలయాలు, శాఖాధిపతుల కార్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వ -------- సంస్థల విషయంలో నాన్-గజిటెడ్ పదవులలో ప్రతి మూడు వేరు నియామక ఖాళీల ప్రతి యూనిట్‌లో రెండవ ఖాళీని భర్తీచేయడానికి ఈ నియమావళి వర్తిస్తుంది.

- రెండు ప్రాంతాలలో ఒక్కొక్క దానిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు తగిన పదోన్నతి అవకాశాలను కల్పించడానికిగాను, వివిధ సర్వీస్ కేడర్లను మొదటి లేదా రెండవ గజిటెడ్ స్థాయి వరకు ప్రాంతీకరించవలసి వుంటుంది. ఈ పథకానికి మద్దతు లభించలేదు. దీనిని వెంటనే విరమించడమయింది.

"తెలంగాణ ఉద్యమం"

5.15 తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వ ఉపాధిని పొందేందుకు నివాస ఆవశ్యకత కోసం రూపొందిన 1957, ప్రభుత్వ ఉపాధి (నివాసాన్నిబట్టి ఆవశ్యకత) చట్టం ద్వారా నిబంధన నిరర్థకమైనది. పెద్దమనుషుల ఒప్పందం, 1957, ప్రభుత్వ ఉపాధి (నివాసాన్నిబట్టి ఆవశ్యకత) చట్టంలోని నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం అవమానించిందని తెలంగాణ ప్రజలు ఆరోపించారు. తెలంగాణలో అర్హతగల సిబ్బంది లభ్యంగా లేరనే వంకతో తెలంగాణలోని పదవులకు ఆంధ్రప్రాంతంవారిని అనేకమందిని నియమించడం వారి అసంతృప్తికిగల ప్రధాన కారణాలలో ఒకటి. తెలంగాణ ప్రాంతం నుండి పన్నుల రూపంలో వసూలు చేసిన మిగులు నిధులను ఆంధ్రప్రాంత అభివృద్ధికి వినియోగించడమయిందని కూడ ఆరోపించారు. ఇది 1968-69లో "తెలంగాణ ఉద్యమం' అనే రాజకీయ ఆందోళనకు దారితీసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉద్యమాన్ని ప్రారంభించినప్పటికీ, ఇతర ప్రాంతాలకు కూడ ఇది వెంటనే వ్యాపించింది. ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష సభ్యులు సమ్మెలు పాటించడం ద్వారా విద్యార్థులకు మద్దతునిస్తామని బెదిరించారు. తెలంగాణ ప్రాంతమంతటా నిరసనలు తెలియజేసి, అన్నివర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొన్నారు. 1969 జనవరి 22వ తేదీన ఆందోళన పూర్తిగా హింసాత్మకంగా మారి, ప్రభుత్వ ఆస్తికి భారీనష్టం జరిగింది. పరిస్థితిని చక్కదిద్దడానికిగాను, 1969 ఫిబ్రవరి 28వ తేదీ నాటికి తెలంగాణ ప్రాంతంలోని ఆంధ్ర సిబ్బందిని వారి వారి ప్రాంతాలకు తిరిగి పంపడమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే, దీనిని సుప్రీంకోర్టు సమక్షంలో సవాలు చేసినందున రాష్ట్ర ప్రభుత్వ చర్య ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోయింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్ తదుపరి వేగం పుంజుకుంది.

5.15.02 "తెలంగాణ ఉద్యమం" ఉధృతంగా వున్న సమయంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు 1969 జనవరి, 19వ తేదీన సమావేశమై, "తెలంగాణ రక్షణ" అమలు పరచడానికి అంగీకరించారు. అవి ఈ క్రింది విధంగా వున్నాయి:

- తెలంగాణ ప్రాంత స్థిర నివాసుల కోసం 1959, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధి (నివాస ఆవశ్యకత) నియమావళి క్రింద రిజర్వు చేసిన పదవులకు నేరుగా, పదోన్నతి ద్వారా గానీ లేదా బదిలీ ద్వారా గానీ నియమితులైన స్థిరనివాసేతర వ్యక్తులందరినీ సర్వీసు నుండి వెంటనే రిలీవ్ చేయడమవుతుంది. ఆ విధంగా ఖాళీ అయిన పదవులను స్థిరనివాస అర్హతలు కలిగివుండే అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయడమవుతుంది. అట్టి అభ్యర్థులు లభ్యంగాలేని సందర్భాలలో అర్హులైన స్థిరనివాస అభ్యర్థులు లభ్యమయ్యేంతవరకు ఆ పదవులను భర్తీచేయకుండా ఖాళీగా వుంచాలి. సదరు

అంశాలపై చర్యను వెంటనే చేపట్టడమవుతుంది.

– ఆ విధంగా రిలీవ్ అయిన స్థిరనివాసేతర ఉద్యోగులందరికీ సర్వీసులో అంతరాయం లేకుండా, అవసరమైతే సూపర్ న్యూమరరీ పదవులను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రాంతంలో ఉద్యోగం సమకూర్చాలి.

5.16 1957, జుడిషియరీ ప్రభుత్వోద్యోగ (నివాసాన్నిబట్టి ఆవశ్యకత) చట్టం

5.16.01 పై అంశాలను అమలు చేయడానికిగాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1969, జనవరి 21వ తేదీన ఒక ఉత్తర్వును జారీచేసింది. 1959, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగ (నివాస ఆవశ్యకత) నియమావళి క్రింద తెలంగాణ ప్రాంత స్థిరనివాసుల కోసం రిజర్వుచేసిన కొన్ని పదవులకు 1956 నవంబర్ 1వ తేదీన లేదా తరువాత నియమితులైన స్థిరనివాసేతర వ్యక్తులందరినీ 1969, ఫిబ్రవరి 28వ తేదీకి ముందు రిలీవ్ చేయవలసి వుంటుంది. బాధిత వ్యక్తులందరినీ, అవసరమైతే సూపర్ న్యూమరరీ పదవులను ఏర్పాటు చేయడం ద్వారా సర్వీసుకు అంతరాయం లేకుండా ఆంధ్రప్రాంతంలో నియమించవలసి వుంటుంది. ఈ సూపర్ న్యూమరరీ పదవులను సంబంధిత కార్యాలయ సిబ్బందికి తాత్కాలిక అదనపు సిబ్బందిగా పరిగణించడమవుతుంది. భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఖాళీపదువలలో వాటిని సర్దుబాటు చేయవలసి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య 1957, ప్రభుత్వోద్యోగ (నివాస ఆవశ్యకత) చట్టంలోని 3వ విభాగంపై ఆధారపడి వుంది. 1969, జనవరి 21వ తేదీగల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వును 1956, డిసెంబర్ 27వ తేదీ, 1968, జులై 4వ తేదీ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మినిస్టీరియల్ సర్వీసులలో నియమితులై, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో వున్న వివిధ కార్యాలయాలలో పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు సవాల్ చేశారు.

5.16.02 చట్టం, నియమావళి, ప్రతిపాదిత రాష్ట్ర ప్రభుత్వ చర్య రాజ్యాంగానికి విరుద్ధంగా వున్నదని సవాల్ చేస్తూ పిటిషన్లు సుప్రీంకోర్టులో ఒక రిట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. సుప్రీంకోర్టు రాజ్యాంగం చట్టంలోని ఆయా నిబంధనలకు విశ్లేశించిన మీదట, తెలంగాణ ప్రాంతంలో నియమితులైన స్థిరనివాసేతర ఉద్యోగులను 1969, ఫిబ్రవరి 28వ తేదీనాటికి రిలీవ్ చేయాలనే ఆంధ్రప్రభుత్వ ఉత్తర్వుపై నిషేధాజ్ఞను మంజూరు చేసింది. తదుపరి, తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన మేరకు 1957, ప్రభుత్వోద్యోగ (నివాసాన్నిబట్టి ఆవశ్యకత) చట్టంలోని 3వ విభాగం, దాని క్రింద నియమావళిలోని 3వ నియమం రాజ్యాంగానికి విరుద్ధంగా వున్నాయని ప్రకటించింది. పార్లమెంట్ రాజ్యాంగంలోని 35(ఎ), 16(3) పరిచ్ఛేదం క్రింద తమ అధికారాలను వినియోగిస్తూ "యావత్ రాష్ట్రానికి" నివాస అర్హతల విషయంలో చట్టాలు చేయవచ్చు. కానీ రాష్ట్రంలోని "భాగాల"కు చేయరాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

5.16.03 28-03-1969 తేదీగల సుప్రీంకోర్టు ఉత్తర్వు తెలంగాణకు సంబంధించినంతమేరకు 1957, ప్రభుత్వోద్యోగ (నివాసాన్నిబట్టి ఆవశ్యకత) చట్టంలోని 3వ విభాగాన్ని రద్దుపరిచింది. లేనట్లయితే, 1974 మార్చి వరకు నియమావళిలోని 3వ నియమం కొనసాగేది. ఈ సమయంలో, ప్రభుత్వోద్యోగంలో రిజర్వేషన్ విషయంలో తెలంగాణ ప్రాంత నివాసులకు ఎలాంటి రాజ్యాంగ/న్యాయపరమైన రక్షణలు లేవనే అంశం స్పష్టమైంది. చట్టం అమలులోకి వచ్చినపుడు, చట్టంలోని 2వ విభాగం 1959, మార్చిలో ముల్కి నియమావళిని యాదృచ్ఛికంగా రద్దుచేసింది. ప్రస్తుతం, చట్టంలోని 3వ విభాగం, నియమావళిలోని 3వ నియమం ద్వారా అమలులో వున్న నివాసం గురించిన ఆవశ్యకత కూడ సుప్రీంకోర్టు తీర్పువల్ల రద్దు అయింది.

5.17 ముల్కి నియమాల పునరుద్ధరణ:

5.17.01 1957, ప్రభుత్వ ఉద్యోగ (నివాస నిబంధన) చట్టంలోని 3వ విభాగాన్ని, నియమావళిలోని 3వ నియమాన్ని న్యాయవిరుద్ధంగా ప్రకటించిన 28-03-1969 తేదీగల సుప్రీంకోర్టు ఆర్డర్ 15 సంవత్సరాల నివాస నిబంధనను తొలగించింది. 1959 మార్చి నుండి 1957, ప్రభుత్వ ఉద్యోగ (నివాస నిబంధన) చట్టంలోని 2వ విభాగం అమలులోకి వచ్చిన ఫలితంగా ముల్కి నియమాలు రద్దయ్యాయి. అందువల్ల, తెలంగాణ ప్రాంత ప్రజల కోసం ఎటువంటి రక్షణ (నివాస అర్హత) లేదని అర్ధమా? ఈ విషయం మొదట ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అనేక రిట్ పిటిషన్ల విషయాంశం అయింది. ఆ తర్వాత ఈ విషయాన్ని సుప్రీంకోర్టులో ప్రస్తావించడమయింది. ఆసక్తికరంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రెండు పూర్తి ధర్మాసనాలు తమ సంబంధిత ఉత్తర్వులలో విభిన్న అభిప్రాయాలకు వచ్చాయి. ఇది ఆ సమయంలో కొంత సందిగ్ధతను కలిగించి వుండవచ్చును. అంతిమంగా, సుప్రీంకోర్టు 03-10-1972 తేదీగల తన ఉత్తర్వులో ఈ విషయాన్ని పరిష్కరించింది. పి. లక్ష్మణరావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఇతరుల కేసులో 09-12-1970 తేదీన వెలువరించిన పూర్తి ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వులో ఈ విషయాన్ని ఈ విధంగా చాలా స్పష్టంగా వర్ణించడమయింది. "ఈ రిట్ పిటిషన్లన్నింటిలో కొంత ప్రాముఖ్యతగల రెండు ప్రశ్నలను ప్రస్తావించడమయింది. 3వ విభాగం, దాని క్రింద చేసిన 3వ నియమం రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేస్తూ ఎ.వి.ఎస్.ఎన్. రావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు నిర్ణయించినందున 1957, ప్రభుత్వ ఉద్యోగ (నివాస నిబంధన) చట్టంలోని 2వ విభాగం కొనసాగుతున్నదా. పర్యవసానంగా 2వ విభాగం దృష్ట్యా రద్దయిన ముల్కి నియమాలు రద్దుకావడం కొనసాగుతున్నదా అనేది మొదటి ప్రశ్న. 3వ విభాగం చెల్లదని కనుగొన్న తర్వాత ప్రభుత్వ ఉద్యోగ చట్టంలోని 2వ విభాగం కొనసాగకూడదని కనుగొన్నట్లయితే 1-11-1956 తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లేదా ఆ తర్వాత ముల్కి నియమాల అమలు ఆగిపోయిందా అనేది రెండవ ప్రశ్న".

5.17.02 2వ విభాగం ఒక్కదానినే శాసనం చేయాలని పార్లమెంట్ భావించి వుండేదికాదని పూర్తి ధర్మాసనం తీర్పు వాదించింది. ప్రస్తావనలోని తీర్పును వెలువరించడం కష్టం. ముల్కి నియమాల స్థానంలో తిరిగి ఒక చట్టాన్ని రూపొందించకుండా కేవలం ముల్కి నియమాలను రద్దుచేయాలని భావించేది. పార్లమెంట్ ప్రభుత్వ ఉద్యోగ చట్టాన్ని తెచ్చేటపుడు చేసింది కూడ ఇదేను. చట్టంలోని అన్ని విభాగాలు స్పష్టంగా ఒకదానిపై ఒకటి ఆధారపడి వున్నాయని, చట్టంలోని చెల్లుబాటయ్యే భాగం అంటే 2వ విభాగాన్ని చట్టంలోని చెల్లుబాటుకాని భాగం అంటే 3వ విభాగం నుండి వేరుచేయలేమని పూర్తి ధర్మాసనం పేర్కొంది. అందువల్ల, మొత్తం చట్టాన్ని చెల్లుబాటుకానిదిగా పేర్కొనాల్సిన అవసరం ఏర్పడింది. ఆ విధంగా హైకోర్టు చెప్పినట్లు చట్టంలోని 2వ విభాగం కూడ చెల్లదు. 2వ విభాగం లేనపుడు, అసలు ప్రభుత్వ ఉద్యోగ చట్టాన్ని చేయనట్లుగా ముల్కి నియమాలు రద్దుకాలేదని అమలులో వున్నట్లుగానే భావించడమవుతుంది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినపుడు 35(బి) పరిచ్ఛేదం ద్వారా ముల్కి నియమాలను రక్షించడమయిందని ధృవపరుస్తూ రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని 119 విభాగం ప్రకారం 1-11-1956 తేదీ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తేదీ) తర్వాత ముల్కి నియమాలు అమలులో వుండడం కొనసాగిందని కూడ హైకోర్టు అభిప్రాయపడింది.

5.17.03 ఇవే విషయాలు రిట్ అప్పీలు నెం.633/1970 ద్వారా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సమక్షానికి వచ్చాయి. ఈసారి, హైకోర్టు పూర్తి ధర్మాసనం 1972 ఫిబ్రవరి 18వ తేదీగల తన తీర్పులో పి. లక్ష్మణరావు వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేసులో పూర్తి ధర్మాసనం తీసుకున్న అభిప్రాయాన్ని విభేదించింది. ఈ పూర్తి ధర్మాసనం మెజారిటీ ద్వారా "ముల్కి నియమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చెల్లుబాటు కావని, అమలుకావని అభిప్రాయపడింది". ఎ.వి.ఎస్. నరసింహారావు కేసులో సుప్రీంకోర్టు నిర్ణయం దృష్ట్యా ఏ సందర్భంలోను వాటిని పునరుద్ధరించకూడదు. చెల్లుబాటయ్యేవిగా, అమలు చేయదగినవిగా వాటిని భావించకూడదు. ఆ విధంగా పి. లక్ష్మణరావు కేసులో పూర్తి ధర్మాసనం నిర్ణయాన్ని కొట్టివేయడమయింది". హైకోర్టు చెప్పిన ఈ తీర్పు తెలంగాణ ప్రాంత ప్రజలకు విభ్రాంతి కలిగించింది. రాష్ట్రంలో ఏర్పడిన అలజడివల్ల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రూలింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేయాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టర్, మరొకరు వర్సెస్ వి. వెంకటరెడ్డి, ఇతరులు" అనే కేసుకు సంబంధించి సివిల్ అప్పీలు నెం.993/1972లో రాజ్యాంగం, 1957 ప్రభుత్వ ఉద్యోగ (నివాస నిబంధన) చట్టంలోని సంబంధిత నిబంధనలను పరిశీలించి పి. లక్ష్మణరావు కేసులో హైకోర్టు పూర్తి ధర్మాసనం వచ్చిన అభిప్రాయాలకే వచ్చింది.

చట్టాల ప్రాదేశిక వర్తింపు: నియామక తేదీకి ముందు అమలులో వున్న ఏదేని చట్టం వర్తించే ప్రాదేశిక ప్రాంతాలలో ఏదేని మార్పు కలిగినట్లు 2వ విభాగంలోని నిబంధనలను భావించకూడదు. సమర్థ శాసనమండలి లేదా ఇతర సమర్థ అధికారి ఇతర విధంగా సమకూర్చేవరకు అట్టి ఏదేని చట్టంలోని ప్రాదేశిక నిర్దేశాలను నియామక తేదీకి ముందు ఆ రాష్ట్రంలోవున్న ప్రాదేశిక ప్రాంతాలుగా అర్థంచేసుకోవాలి.

5.17.04 18-02-1972 తేదీన హైకోర్టు పూర్తి ధర్మాసనం ఇచ్చిన తీర్పున సుప్రీంకోర్టు కొట్టివేసి తెలంగాణ ప్రాంతానికి సంబంధించినంతవరకు 1957 ప్రభుత్వ ఉద్యోగ (నివాస నిబంధన) చట్టంలోని 2వ విభాగం కూడ పనికిరాదని అభిప్రాయపడింది. సుప్రీంకోర్టు చట్టంలోని 2వ విభాగాన్ని (ముల్కి నియమాల రద్దు ప్రభావం కలిగివున్నది) పనికిరానిదిగా పేర్కొంటూ 1957, ప్రభుత్వ ఉద్యోగ (నివాస నిబంధన) చట్టాన్ని తెచ్చిన తర్వాత కూడ ముల్కి నియమాలు చెల్లుబాటవుతాయని, అమలులో వుండడం కొనసాగుతుందని అభిప్రాయపడింది. అయితే, తన సమక్షానికి తీసుకురాని ప్రశ్నలైన "అర్థ వివరణ, వర్తింపు" విషయాలలోకి అపెక్స్ కోర్టు వెళ్లలేదు.

5.18 1972 ముల్కి నియమాల చట్టం:

5.18.01 ముల్కి నియమాల కొనసాగింపును చెల్లుబాటుచేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఆంధ్రప్రాంత ప్రజలు ముల్కి నియమాలకు వ్యతిరేకంగా ఆందోళన చేయడం ప్రారంభించారు. మొదట ముల్కి నియమాలు (1950లో అనుసరించిన/సవరించిన) ద్వారా ఆ తర్వాత 1957, ప్రభుత్వ ఉద్యోగ (నివాస నిబంధన) చట్టం ద్వారా తెలంగాణ ప్రాంతంలో ఉపాధి పొందడం కోసం ఆ ప్రాంతంలో 15 సంవత్సరాల నివాసం వుండాలనే నివాస అర్హత ఎల్లప్పుడూ అమలులో వుంది.

5.18.02 28-03-1969 తేదీగల సుప్రీంకోర్టు ఉత్తర్వు (ప్రభుత్వ ఉద్యోగ చట్టంలోని 3వ విభాగాన్ని న్యాయవిరుద్ధమైనదిగా ప్రకటించడం) ద్వారా తొలగించిన 15 సంవత్సరాల నివాస అర్హతనే (ముల్కి నియమాల ద్వారా పునరుద్ధరించడం) 3-10-1972 తేదీగల సుప్రీంకోర్టు ఉత్తర్వు తిరిగి ప్రవేశపెట్టింది.

5.18.03 ముల్కి నియమాల చట్టానికి 30-12-1972 తేదీన రాష్ట్రపతి సమ్మతి లభించింది. అయితే, ముల్కి నియమాల అమలును పరిమితం చేయడానికి వాటికి సవరణలు (బి) కొన్ని నియామకాల చెల్లుబాఉ (సి) దశలవారీగా సదరు నియమాలను రద్దుచేయాలి. కొన్ని నిర్దిష్ట పదవులకు మాత్రమే పూర్వ అమలు (1-11-1956) నుండి ముల్కి నియమాల వర్తింపును 3(1), (2) విభాగాలు పరిమితం చేశాయి. 31-12-1977 వరకు హైదరాబాద్ - సికింద్రాబాద్ జంటనగరాలలో ముల్కి నియమాలు కొనసాగుతాయని 6వ విభాగం పేర్కొంది. 31-12-1980 వరకు జంటనగరాలు మినహా తెలంగాణ ప్రాంతంలో ముల్కి నియమాలు కొనసాగుతాయని 7వ విభాగం పేర్కొంది. అయినప్పటికీ, చట్టంలోని 3(3) విభాగం, 4వ విభాగం అత్యంత ముఖ్యమైనవి. 1-11-1956 నుండి 30-12-1972 వరకుగల కాలంలో ముల్కి నియమావళిని ఉల్లంఘిస్తూ నిర్దిష్టపరచని పదవులకు ఏవేని నియామకాలు చేసినట్లయితే, అట్టి నియామకాలను చెల్లనివిగా లేదా అక్రమమైనవిగా భావించకూడదని 3(3) విభాగం పేర్కొంటున్నది. అంతేకాక, 1-11-1956 నుండి 30-12-1972 వరకుగల కాలంలో నిర్దిష్టపరచిన పదవులకు కూడ ముల్కి నియమాల వర్తింపును స్వభావరీత్యా నిర్దేశకమైనదిగా మాత్రమేనని తప్పనిసరికాదని భావించాలని 4వ విభాగం పేర్కొంటున్నది. అందువల్ల 1-11-1956 నుండి 30-12-1972 వరకు ముల్కి నియమాలను ఉల్లంఘించి నిర్దిష్టపరచిన పదవులకు కూడ చేసిన నియామకాలను అక్రమమైనవిగా లేదా చెల్లనివిగా భావించకూడదు. చట్టంలోని ఈ అంశాన్ని తర్వాత చర్చించడమయింది.

5.19 1972 'జై ఆంధ్ర' ఉద్యమం:

5.19.01 1972, ముల్కి నియమాల చట్టం తమ ఆకాంక్షలను నెరవేర్చనందున వాటిని వెంటనే రద్దుచేయాలని ఆంధ్రప్రాంత ప్రజలు కోరారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర డిమాండ్‌తో తెలంగాణతో సంబంధాలను త్రెంచుకోవడం ద్వారా తమ గౌరవాన్ని కాపాడుకోవడం ఏకైక మార్గమని వారు భావించారు. దీని ఫలితంగా ఏర్పడిన రాజకీయ ఉద్యమమే 'జై ఆంధ్ర' ఉద్యమంగా పిలువబడింది. హైదరాబాద్ [178] ంతో కలుపుకొని తెలంగాణలోని పదవులకు ముల్కీలను

మాత్రమే నియమించాలని డిమాండ్ చేసిన తెలంగాణ ఉద్యమానికి తరువాయిగా ఈ ఉద్యమం నిలిచింది.

5.19.02 తమ సొంత రాష్ట్ర రాజధానిలో రెండవ తరగతి పౌరులుగా దిగజారామని ఆంధ్ర ప్రాంత ప్రజలు భావించారు. తెలంగాణతో సంబంధాలు త్రెంచుకోవడం ద్వారా తమ గౌరవాన్ని నిలబెట్టుకోవడమే ఏకైక మార్గమని వారు భావించి ఆంధ్రప్రదేశ్ నుండి ఆంధ్రప్రాంతాన్ని వేరుచేయాలని కోరుతూ ఉద్యమాన్ని ప్రారంభించారు.

5.19.03 ఉద్యమం కొనసాగుతున్నందున రాష్ట్రంలో 10-01-1973 తేదీన రాష్ట్రపతి పాలన విధించారు. అంతిమంగా, కేంద్ర ప్రభుత్వ నేతృత్వం క్రింద ఒక రాజకీయ పరిష్కారానికి రావడం జరిగింది. ఇకముందు అట్టి ఉద్యమాలు పునరావృత్తం కాకుండా అడ్డుకొనేందుకు ఈ రెండు ప్రాంతాల నాయకులు "ఆరు అంశాల సూత్రానికి" అంగీకరించారు. ఆరు అంశాల సూత్రం (ఎస్‌పిఎఫ్)లో (1) ముల్కి నియమాలు, తెలంగాణ ప్రాంత కమిటీ రద్దు (2) విద్యాసౌకర్యాలను పెంచేందుకు హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం చేరివున్నాయి.

5.19.04

10-12-1973 తేదీన రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ఎత్తివేసి శ్రీ జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ప్రముఖ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడమయింది. దీనితో, సాధారణ పరిస్థితి నెలకొని రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఏర్పడింది.

5.19.05

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు 1978, ఫిబ్రవరిలో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. డా॥ ఎం. చెన్నారెడ్డి 06-03-1978 తేదీన ఆంధ్రప్రదేశ్ 6వ ముఖ్యమంత్రి అయ్యారు. ప్రత్యేక తెలంగాణా సమస్య ఇక లేదని ఆయన ప్రకటించారు. పార్టీలోని వర్గాల మూలంగా డా॥చెన్నారెడ్డి 1980, అక్టోబర్‌లో రాజీనామా చేశారు. ఆయన స్థానంలో టి.అంజయ్య ముఖ్యమంత్రి అయ్యారు. అంజయ్యగారు ఒక సంవత్సరం నాలుగు నెలలు మాత్రమే పదవిలో ఉన్నారు. ఆయన స్థానంలో శ్రీ భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రి అయ్యారు. శ్రీ భవనం వెంకట్రామ్ తర్వాత 1982లో శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్‌ను నాలుగు సంవత్సరాలలో నలుగురు ముఖ్యమంత్రులు పరిపాలించారు. (ఆ తర్వాత రాజకీయ చరిత్ర కోసం 1వ అధ్యాయం చూడండి)

5.20 ఆరు అంశాల సూత్రం

5.20.01 ఎస్‌పిఎఫ్‌కు ఆంధ్ర కాంగ్రెస్ యాక్షన్ కమిటి 01-10-1973 తేదీన అంగీకరించింది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర డిమాండు విరమించింది. కీలకమైన ఆరు అంశాలను దిగువ పేర్కొనడమయింది.

వివిధ వెనుకబడిన ప్రాంతాల కోసం రాష్ట్రస్థాయిలో ప్రణాళిక మండలిని అలాగే సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం.

విద్యా సంస్థల అడ్మిషన్లలో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం, హైదరాబాదులో కొత్తగా కేంద్ర విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం.

రాష్ట్రప్రభుత్వం క్రింద నిర్దిష్టపరిచిన పదవులకు వేరు నియామకంలో స్థానిక అభ్యర్థులకు నిర్దిష్ట పరిధి మేరకు ప్రాధాన్యత ఇవ్వడం, స్థానిక కేడర్లను నిర్వహించడం.

పరిపాలక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం.

రాష్ట్రపతికి అధికారాలివ్వడాన్ని ధృవీకరించడానికి రాజ్యాంగాన్ని సవరించడం.

పై విధానాన్ని అనుసరించడం వల్ల ముల్కి నియమావళిని కొనసాగించడానికి వీలవుతుంది. ప్రాంతీయ కమిటీల అవసరం వుండదు.

5.20.02 - 1973, రాజ్యాంగ చట్టం (32వ సవరణ) ఫలితంగా 5వ అంశం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధి (స్థానిక కేడర్ల నిర్వహణ, నేరు నియామకాల క్రమబద్ధీకరణ) ఉత్తరువు సాధారణంగా రాష్ట్రపతి ఉత్తరువుగా పరిగణించే 18-10-1975 తేదీగల జి.ఎస్.ఆర్. 524 (ఇ)ను జారీ చేయడమయింది.

5.20.03

రాష్ట్రపతి ఉత్తరువులోని అంశాలను ఆధారంగా చేసుకొని ఎస్‌పిఎఫ్‌లో 3వ అంశాన్ని రూపొందించడమయింది. ప్రభుత్వ ఉపాధికి సంబంధించి ఎస్‌పిఎఫ్ యొక్క ప్రధాన ఉద్దేశం, వివిధ ప్రాంతాలలోని ప్రజలకు సమాన ఉపాధి, ఉపాధి అవకాశాలు కలిగి ఉండాలి. ఒక స్థానిక ప్రాంత నిర్దేశంగా స్థానిక అభ్యర్థులను గుర్తించడానికి ఎస్‌పిఎఫ్ ప్రతిపాదించినందున స్థానిక అభ్యర్థులు, స్థానిక ప్రాంతాలను అంతర సంబంధ అంశాలుగా పరిగణించవలసి వుంటుంది.

5.20.04

ఒక స్థానిక ప్రాంతాన్ని నిర్దిష్టపరచేందుకు అట్టడుగు స్థాయిలో ఒక జిల్లాగా అన్వయించుకోవాలి. రాష్ట్రాన్ని 5 లేక 6 విభాగాలుగా విభజించాలని కంటోన్మెంటు ప్రాంతంతో కలుపుకొని హైదరాబాద్, సికింద్రాబాద్‌ల వంటి జంటనగరాలతో ఒక ప్రత్యేక విభాగంగా విభజించాలని ఎస్‌పిఎఫ్ భావించింది. ఒక స్థానిక అభ్యర్థి నిర్వచనం ఏమిటంటే, అట్టి వ్యక్తి నివసించిన ప్రాంతాన్ని లేదా సంబంధిత పదవికి అర్హత పొందిన అట్టి అర్హతలను సాధించడంలో అట్టి వ్యక్తి అధ్యయనం చేసిన ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

5.21.01

ఎస్‌పిఎఫ్ క్రింద రాజకీయ నాయకులు అంగీకరించినట్టుగా 1972, ముల్కి నియమావళి చట్టాన్ని 1973 ముల్కి నియమావళి రద్దు చట్టం ద్వారా రద్దు చేయడం జరిగింది. ఈ చట్టాన్ని 28-12-1973 తేదీన రాష్ట్రపతి ఆమోదించారు. అంతిమంగా ముల్కి నియమావళి రద్దు అయింది.

5.22. 1973, రాజ్యాంగ (ముప్పై రెండవ సవరణ) చట్టం:

5.22.01

ఎస్‌పిఎఫ్‌కు చెల్లుబాటు అయ్యే రాజ్యాంగ ఆధారాన్ని కల్పించడానికి గాను, 1973 రాజ్యాంగ (ముప్పై రెండవ సవరణ) చట్టాన్ని శాసనం చేస్తూ రాజ్యాంగాన్ని సవరించడమయింది. ఇది 1974 జూలై 1వ తేదీ నుండి అమలులోకి వచ్చింది. సవరించిన చట్టం క్రింది విధంగా వుంది.

ఎ) 371 పరిచ్ఛేదపు (1) ఖండాన్ని తొలగించడం ద్వారా సవరించిన రాజ్యాంగంలోని 371వ పరిచ్ఛేదం 1956 పెద్దమనుషుల ఒప్పందం తరువాత తెలంగాణా ప్రాంతీయ కమిటీని ఏర్పాటు చేయడం కోసం 1957 రాజ్యాంగ (7వ సవరణ) చట్టం ద్వారా 371వ పరిచ్ఛేదంలోని (1)వ ఖండాన్ని చేర్చబడిందనేది ఇక్కడ గుర్తుంచుకోవలసి ఉంటుంది. ప్రాంతీయ కమిటీ ఎంతోకాలం అవసరం లేదని అవగాహనకు వచ్చిన తరువాత, ఈ ఖండాన్ని ఇప్పుడు తొలగించడమైంది. (బి)6 సూత్రాల పథకంలోని ఇతర అంశాలను చేర్చడం ద్వారా 371-డి అనే ఒక క్రొత్త పరిచ్ఛేదాన్ని చేర్చడమయింది.

5.23 రాజ్యాంగంలోని 371-డి పరిచ్ఛేదం

5.23

371-డి పరిచ్ఛేదం పది ఖండాలను కలిగివుంది. (1)వ ఖండం, ప్రభుత్వ ఉపాధులు విద్యకు సంబంధించిన విషయాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలకు సమాన అవకాశాలు, సౌకర్యాలను కల్పించడానికి ఉత్తరువు (లు) జారీ చేయడానికి రాష్ట్రపతికి (1)వ ఖండం అధికారం ఇస్తుంది.

1వ ఖండం క్రింద జారీ అయిన ఉత్తరువు (లు) విషయాంశమవదగు అంశాలను (2)వ ఖండం పేర్కొంటుంది. (3) నుండి (9) ఖండాలు, పరిపాలన ట్రిబ్యునల్ ఏర్పాటు, కార్యవిధులకు సంబంధించిన విషయాలతో వ్యవహరిస్తుంది. అయినప్పటికీ (9)వ ఖండం ఈ పరిచ్ఛేదంలోని చాలా ముఖ్యమైన ఖండం. అది నియామకం, పోస్టింగ్, పదోన్నతి లేదా బదిలీలలో అప్పటికి అమలులో వున్నట్టి ఏదేని చట్టం అతిక్రమణ జరిగినపుడు రక్షణ కల్పిస్తుంది. అట్టి నియామకం, పోస్టింగ్, పదోన్నతి లేదా బదిలీలకు సంబంధించి నివాసానికి (ముల్కీ నిబంధనలుగా చదువుకోవచ్చు) సంబంధించి ఏదేని అవసరాన్ని కల్పిస్తుంది.

5.24 రాష్ట్రపతి ఉత్తరువు

5.24.01

రాజ్యాంగంలో 371-డి పరిచ్ఛేదాన్ని చేర్చినందువల్ల, కేంద్రప్రభుత్వం "1975" ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల (స్థానిక కేడర్ల ఏర్పాటు, వేరు నియామక క్రమబద్ధీకరణ) ఉత్తరువు (రాష్ట్రపతి ఉత్తరువు)ను జారీ చేసింది. దీనిని ప్రారంభంలో

కేంద్రప్రభుత్వం తమ 1975 అక్టోబరు 18వ తేదీగల జి.ఎస్.ఆర్ 524(ఇ) ప్రకటన ద్వారా జారీ చేసింది. రాష్ట్రపతి ఉత్తరువును రాష్ట్రప్రభుత్వం 1975 అక్టోబరు 20వ తేదీ గల జి.ఓ.ఎం.ఎస్ నెం.674లో తిరిగి జారీ చేసింది. ఇది వెంటనే అమలులోకి వచ్చింది.

5.24.02

స్థానిక ప్రాంతాలలో ఉద్యోగాల నియమాలను అమలు చేయడం కోసం రాష్ట్రపతి ఉత్తరువు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తమ జోన్లుగా విభజించింది. ఆరు జోన్లు క్రిందివిధంగా వున్నాయి.

జోన్లు, స్థానిక ప్రాంతాలు:

జోన్-1 శ్రీకాకుళం, విజయనగరం, (1979, జూన్ 1) మరియు విశాఖపట్టణం జిల్లాలు

జోన్-2 తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్టాజిల్లాలు.

జోన్-3 గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు

జోన్-4 చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు

జోన్-5 ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు

జోన్-6 హైదరాబాద్, రంగారెడ్డి (1978 ఆగస్టు 15), నిజామాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ జిల్లాలు)

5.24.03

ప్రాథమికంగా కొన్ని నిర్దేశిక పదవుల కోసం హైదరాబాద్ నగరాన్ని స్థానిక ప్రాంతంగా రాష్ట్రపతి ఉత్తరువు ప్రకటించింది. ప్రత్యేకంగా రాష్ట్రపతి ఉత్తరువు క్రింది వాటి కోసం కార్యవిధానాలను సమకూర్చింది.

రాష్ట్రంలోని వివిధ భాగాలలో ప్రభుత్వ పదవులను చేర్చడం కోసం స్థానిక కేడర్ల ఏర్పాటు, ఉత్తరువులో పేర్కొన్న మేరకు రాష్ట్రంలోని వివిధ భాగాలకోసం సివిల్ సర్వీసులలోని పదవుల రకాలు, రాష్ట్రంలోని సివిల్ పదవుల రకాలను స్థానిక కేడర్లుగా రాష్ట్రపతి ఉత్తరువు ప్రారంభమైన తేదీ నుండి 27 నెలలోపు రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

వివిధ స్థానిక కేడర్లకు వ్యక్తుల కేటాయింపు కోసం నియమాలు, విధానాలు.

స్థానిక కేడరు, ఒక స్థానిక కేడరు నుండి మరొక స్థానిక కేడరుకు వ్యక్తుల బదిలీ, ఒక స్థానిక కేడరు నుండి రాష్ట్రపతి ఉత్తరువు వర్తించని ఏదేని కార్యాలయం లేదా సంస్థకు లేదా తారుమారుగా

అట్టి ప్రతి స్థానిక ప్రాంతానికి సంబంధించిన స్థానిక ప్రాంతాలను పేర్కొనడం.

ప్రతీ స్థానిక ప్రాంతానికి సంబంధించి ఎవరిని స్థానిక అభ్యర్థిగా భావించాలో పేర్కొనడం.

అట్టి కేడరుకు సంబంధించి స్థానిక ప్రాంతాల స్థానిక అభ్యర్థులకు అనుకూలంగా నేరు నియామకానికి సంబంధించి రిజర్వేషన్లు.

5.24.04 రాష్ట్రపతి ఉత్తర్వు ప్రాథమిక విశేషాంసాలు క్రింది విధంగా ఉన్నాయి.

- ఖచ్చితంగా మినహాయింపబడితేనే తప్ప ఇది ప్రాథమికంగా నాన్-గెజిటెడ్ కేటగిరీలన్నింటికి వర్తిస్తుంది. ఇది కొన్ని ప్రతేయక గెజిటెడ్ కేటగిరీలకు కూడా వర్తిస్తుంది.

- సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, రాష్ట్రస్థాయి కార్యాలయాలు, సంస్థలు, భారీ అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రత్యేక కార్యాలయాలు, లేదా సంస్థలలోని పదవులను, హైదరాబాద్ నగర పోలీసు చట్టంలోని 3(బి) విభాగంలో నిర్వచించిన పోలీసు అధికారి పరవిని ఇది తన పరిధినుండి ఖచ్చితంగా మినహాయించింది.

- పదవుల శ్రేణులను క్రింద చూపిన విధంగా రాష్ట్రంలోని వివిధ భాగాల కోసం వివిధ స్థానిక కేడర్లుగా ఏర్పాటు చేయడమైంది.

1. జిల్లా కేడర్లుగా లోయర్ డివిజన్ క్లర్కు, దానికి సమానమైన లేదా దానికి తక్కువైనట్టి ఇతర కేటగిరీ పదవులు

2. జోనల్ కేడర్లుగా ఇతర నాన్-గెజిటెడ్ శ్రేణులు, నిర్ధిష్టపరచాన గెజిటెడ్ శ్రేణులు.

3. జిఎస్ఆర్ 528ఇ ప్రకటనలో ప్రటించిన విధంగా నిర్ధిష్టపరచిన శాఖలలో కొన్ని పదవులకోసం హైదరాబాద్ నగరం కోసం ప్రత్యేక కేడర్లు.

4. అవసరమని భావించినపుడు, ఒకటి లేదా అధిక జోన్లను కలిపి “మల్టీ జోనల్ కేడర్లుగా” ఏర్పాటు చేయడానికి నిబంధన.

– నేరు నియామకాలలో రిజర్వేషన& శాతం పదవి స్థాయి ఆధారంగా క్రింద చూపిన విధంగా ఉంది.

1. లోయర్ డివిజన్ క్లర్క్ స్కేలుకు మించని రాష్ట్రప్రభుత్వం లోని, స్థానిక సంస్థలలోని జిల్లా కేడరు పదవులు-- 80శాతం

2. లోయర్ డివిజన్ క్లర్క్ స్కేలుకు మించి రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలలోని జోనల్ కేడర్ పదవులు- 70శాతం

3. తహసీల్దార్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సహాయ వ్యవసాయ అధికారులు, పోలీసు ఇన్స్పెక్టర్లు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు స్థానిక కేడరు పదవులలో అట్టి కేడరుకు సంబంధించి స్థానిక ప్రాంతానికి సంబంధించి స్థానిక అభ్యర్ధులకు రిజర్వ్ చేయవలసినది- 60 శాతం

4. స్థానిక అభ్యర్ధులకు అనుకూలంగా మల్టీ జోనల్ పోస్టులలో-60శాతం/70శాతం.

5.24. వివిధ శాఖలు, పదవుల కేటగిరీలకు సంబంధించి స్థానిక కేడర్లకు వ్యక్తులను కేటాయింపుపై సలహానివ్వడానికి కమిటీలను ఏర్పాటు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వు రాష్ట్ర ప్రభుత్వానికి ఆవశ్యకతనిస్తున్నది. వివిధ కేటగిరీల పదవుల కోసం స్థానిక కేడర్లకు వ్యక్తులను కేటాయించడంపై సలహాలివ్వడానికి నలుగురు సభ్యులతో కూడిన శాఖ-వారీ కమిటీలను 1975, నవంబరు 24 తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.784లో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. 7వ పేరాలో నిర్వచించిన విధంగా “స్థానిక అభ్యర్ధి” నిర్వచనం, స్థానిక ప్రాంతానికి సంబంధించి నేరు నియామకం కోసం పరిశీలించవలసిన షరతులను నిర్ధిష్టపరచడం రాష్ట్రపతి ఉత్తర్వులో అత్యంత కీలక దృక్పథం. 5.25.01 రాష్ట్రపతి ఉత్వర్వుల తరువాత జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు 1975-1985 5.25.01 రాష్రపతి ఉత్తర్వు ఒకసారి అమలులోకి వచ్చిన్లయితే రాష్ట్రపతిఉత్తర్వులోని నిబంధనలను అమలు చేయడం కోసం అనుసరించవలసిన కార్యవిధానాలను సూచిస్తూ అనేక చూచనలను జారీ చేయడం జరిగింది. జారీచేసిన వివిధ ఉత్తర్వులు క్రింది వాటికి సంబంధించినవి..

1. తదుపరి నాయామకానికి అనుసరించ వలసిన కోవిధానం.

2. స్థానిక ఉద్యోగులను అంతర్గతంగా బదిలీచేయుటకు మార్గదర్శకాలు.

3. స్థానిక అభ్యర్ధి నిర్వచంన

4. స్థానిక అభ్యర్దిని ఎంపిక పద్ధతి

5. పరోతన్నతులు క్రమబద్దీకరణ

6. వివిద స్థానిక కీడాకారులకు, సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను కేటాయించుటకు, కేటాయింపు కమిటీల ఏర్పాటుకు.

7. కాటాయింపుపై విన్నపాల పరిష్కారం.

8. హైదరాబాదు నగరానికి ప్రత్యేక క్యాదరు ఏర్పాటు, భారీ అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రతేక కార్యలయాలు లేదా సంస్థలు, రాష్ట్రస్థాయి కార్యాలయాలు లేదా సంస్థలు మరియు స్థానిక క్యాదర్లు ఏర్పాటుకు ఆచరగేయం కానట్టిలేదా ఉద్యోగాల క్యాటగిరి జాబితాను ప్రకటించాలి.

5.26 జి.ఎం. గిల్గ్లాని ఏక సభ్య సంఘము

5.26.01 ప్రభుత్వ ఉద్యోగాలకు సంభందించి గతంలో రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ.ఎం.ఎస్. నెం. 610 విడుదల చేసినది. అయినప్పటికి ఆరు సూత్రాల పథకం అమలులో లోపాలు గురించి ప్రభుత్వానికి నిరంతరం విన్నపాలు అందుతున్నాయి. 2001, జూన్-25- నేడు జి.ఎం. గిర్ గ్లీని, ఐ.ఎ.ఎస్. (రిటైర్డు) అధ్యక్షతన ఏక సభ్యసంఘము (ఆరు సూత్రల పథకం) ఏర్పాటు చేయాలని నిర్ణయించినది.

జి.ఒ.ఎం.ఎస్. 610 అమలు గురించి తొంభై (90) రోజులలో ప్రాధిమిక నివేదిక సమర్పించవలసినిదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంఘాన్ని కోరింది.

ఒక సవంత్సరం కాలవ్యవధిగా నిర్ణయిస్తూ కమీషన్ విచాణాంశాలతో 2001, జూన్ 25 తేదిగల (జి.ఓ.ఎం.ఎస్. నెం. 270 జారీచేసినది. విచారణాంసాలు ఈ విధంగా ఉన్నవి.

2) 30-12-1985 తేదిగల ప్రధాన పరిపాలన (ఎస్.పి.ఎఫ్.ఎ) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 అమలులో అన్యాయం జిరగిన సంస్థలు, వ్యక్తులునుండి కమీషన్ విన్నపాలు స్వీకరించి, విర్ధుమైన వాటిన్నిటికి క్రోడికరించాలి. కమీషన్తన నివిధికను 90 రోజులలో సమర్పించాలి.

3) కాలేని నయమాల ఉల్లంఘన, విరుద్ధమైన, లోపాలు సవరించుటకు కమీషన్ తదుపరి తదనంతర చర్యచేపడుతుంది.

రాష్ట్రపతి ఉత్తర్వుల అతిక్రమణ విరుద్ధంగా ఉన్న అంశాలు అంచనావేయడం, అంతేగాక లోపాలు సరిదిద్దుటకు ప్రత్యేన్యాయచ చర్యలు సూచించాలి. ఇందులో భాగంగా తదనంతర ఆరు సూత్రల పథకం అమలు, పర్యవేక్షణ కొరకు ఒక యంత్రంగాం ఏర్పాటు అంశం చేరి వుంటుంది.

5.26.02, 2001 అక్టోబరు 6న స్వల్ప సమాచారం వర్తించే విధంగా ప్రాథిమిక నివేధిక సమర్పించింది. ఏమైనప్పటికి 2002, జూలై-22 న కమీషన్ కాలపరిమితిని మరోక సంవత్సరం పొడిగించడమైనది. తిరిగి 2004, సెప్టెంబరు-30 వరకు పొడిగించడ మైనది. 18 ఉల్లఘనలకింద కనుగొన్న 126 విషయాలు మరియు 35 నివారణ చర్యలతో, 2004-సెప్టెంబరు 30 తేదిన కమీషన్ తన తుది నివేధికను సమర్పించినది.

5.26.03 నివేధిక వివరాలు.

మూడు సంపుటాలలో నివేదికను సమర్పించడమైనది.

సంపుటి-1 : రెడు విభాగాలుగా విభజించడమైనది.

విభాగంలో ఎ: ప్రభుత్వ ఉద్యోగాలలో రాష్ట్రపతి ఉత్తర్వులు అమలుపై నివేధికకు సంభందించినది. పార్ట్-1 (30-09-2003 వరకు)

విభాగం బి: 6-10-2001 తేదిన 90 రోజుల నిర్ణీత కాలములో సమర్పించిన ప్రాథమిక నివేధికకు కొనసాగింపుగా, 30-12-1985 తేదిగల ప్రధాన పరిపాలన (ఎస్.పి.ఎఫ్) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 అమలుపై తుది, తదుపరి నివేధిక కలిగి యున్నది.

సంపుటి-2 : అంశాలు - అనుసూచికలు, అనుబందాలు ప్రోసీడింగులు (సంపుటి-1కి చెందినవి)

సంపుటి-3: ప్రభుత్వ ఉద్యోగాలలో రాష్ట్రపతి ఉత్తర్వులు అమలు నివేదిక అంశాలు, పార్ట్-2 (1-10-2003 నుండి 10-5-2004 వరకు)

5.26.04 సూచించిన చర్యలు

రాష్ట్రపతి ఉత్తర్వులు అమలులో లోపాలను నివారించుటకు వివిద వర్గాలునుండి కమీషన్‌కు సూచనలు అందాయి. ముఖ్యమైన ఉల్లంఘనలను వేష్లేంచిన తరువాత, కమీషన్ తక్షణ, దీర్ఘకాలిక చర్యలను సూచించినది.

ఎ) తక్షణ చర్యలు

కొన్న చర్యలు తక్షణమే అమలు చేయుట వలన, తు నివేదికపై తరుపరి చర్యకు ఇది సరి అయిన ప్రేరణ నిస్తుందిన కమీషన్ అభిప్రాయ పడింది. అలాంటికొన్నింటిని క్రింది సూచిండమైనది.

1. సాధారణ పద్దతిలో నియామకాలు, పదోన్నతలు మొదలగునవి. చేపట్టికముందే వివిధ లోపాలను సవరించాలి.

2. రాష్ట్రపతి ఉత్తర్వులలోని పేరా 14(ఇ), జి..ఎస్.ఆర్. 525 (ఇ) తొలగించడానికి తక్షనం చర్యతీసుకోవాలి.

3. నివేధిక పై చర్యలును ప్రారంభించడానికి సముచిత అమలు, పర్యవేక్షణకు సంస్థను నియమించాలి.

4. అమలు, పర్యవేక్షణ సంస్థలలో నియమించబడే సభ్యులకు రాష్ట్రపతి ఉత్తర్వు కమీషన్ నివిఏదికలోని సూక్ష్మమైన భేరాలను స్వష్టంగా తెలియజేయాలి.

5. ఉద్యోగుల యొక్క స్థానికతను సర్వీసు రిజిష్టరులో తప్పని సరిగా నమోదుచేయాలని తక్షనమే ఉత్తర్వులను జారీచేయాలి. ఉద్యోగి మొదట నియమించబడిన స్థానికకత, స్థానిక కేడర్, జిల్లాపేరు, జోనల్ క్యాడర్ గత ఏడు సంవత్సరాలలో ఉద్యోగి చదివిన విద్యా సంస్థల పేర్లు, మొదలైన సమాచారం సర్వీసు రిజష్టలో తప్పక నమోదు చేయాలి.

బి. దీర్ఘకాల చర్యలు:

1) నివేధిక సిఫార్సులో సక్రమంగా అమలు చేయటకు, నిఘా పాత్ర నిర్వహించుటకు సభాసంఘం ఏర్పాటు చేయాలి.

2) రాజకీయ కార్య నిర్వాహక వర్గస్థాయిలో నిఘా ఉంచేందుకు ఒక "క్యాబినెట్ సభ కమిటి"ని నియమించాలి.

3) రాష్ట్రపతి ఉత్తర్వుల సర్వీసు విషయాలుపై స్పష్టమైన అవగాహన కలిగిన ఉన్నతమైన వ్యక్తి అదిపతిగా ఒక అమలు పర్యవేక్షణ అథారిటిని ఏర్పాటు చేయాలి.

రాష్ట్రపతి ఉత్తర్వులపై కమీషన్ తుది నివేధికపై, ఆథారిటిలోని ప్రతివ్యక్తికి శిక్షణ ఇవ్వాలి. వాస్తవానికి స్థానిక అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడుతూ, రాష్ట్రపతి ఉత్తర్వులను ఈ నివేదికను అద్బుతంగా అమలు చేస్తూ చాలి సెన్సిటివ్ యాంటీనాతో ఐ.ఎం.ఎ ఒక పర్యవేక్షణ నిఘా సంస్థగా ఉంటుంది. వివిధ విధానాలు పరిశాలనల క్రింద ఈ నివిధికలో ప్రస్తవించిన వివిధ అతిక్రమణలపై ముఖ్యంగా ఇది దృష్టి సారించాలి. రాష్ట్రపతి ఉత్తర్వులకు సంభందించిన సమస్యల విషయంలో ఐ.ఎం.ఎ.

విజ్ఞాపనలను స్వీకరించి ప్రభుత్వానికి సిఫారుసు చేస్తూ వాటిని పరిష్కరించవచ్చును. ఐ.ఎం.ఎ. అవసరమైనప్పుడు తన సమగ్ర నివిదికను మంత్రివర్గ ఉప సంఘానికి సమర్పించాలి.

4. ఆరు సూత్రాల పథకంతో సహా, రాష్ట్రపతి ఉత్తర్వులు, వివిద నివేధికలు, పత్రాలు మరియు ఏక సభ్య సంఘం నివేధికపై, ప్రదాన పరిపాలన (ఎస్.పి.ఎఫ్) శాఖ అదికారలకు ముమ్మర శిక్షణ ఇవ్వాలి. ఆరు సూత్రాల పథకం పరిపాలన (ఎస్.పి.ఎఫ్) శాఖ ఒక న్రోడల్ శాఖగా వ్యవహరించాలి.

5. రాష్ట్రపతి ఉత్తర్వులు, తుది నివేధిక తాజా సవరణలతో కూడిన మార్గ దర్శక పుస్తకాలు వెబ్ సైట్‌లో కచ్చితంగా అందుబాటులో ఉంచాలి. కమీషన్ తుది నివేదికపై ప్రభుత్వం తీసుకొన్న అన్ని చర్యల వివరాతో వెబ్‌సైట్‌ను నిరంతరం తాజా పరచాలి.

5.26.05 రక్షణ చర్యలుకు సంభందించి ఏదేని రూపకల్పనవల్ల ఈ క్రింది వాటిని పాటించినట్లయితే ఎటువంటి ప్రయోజనం ఉండవని కమీషన్ చూచించినది.

1) ప్రాథమిక రక్షణలు (పైన తెలిపిన విధంగా) కల్పించబడినది.

2) పరిపాలన అన్ని స్థాయిలలో రాష్ట్రపతి ఉత్తర్వులపై జాగృతి, పూర్తి అవగాహన కలిగించాలి.

3) రాష్ట్రపతి ఉత్తర్వులకు దగ్గర సంభందం ఉండే ప్రాథమిక సాధారణ నియామావళి, రాష్ట్రపతి ఉత్తర్వులలోని సూక్షభేదాలపై రాష్ట్రప్రభుత్వ అత్యున్నత స్థాయి అధికారులు పూర్తి పరిజ్ఞానం తప్పక కలిగించాలి.

4) రాష్ట్రపతి ఉత్తర్వులు ఉల్లంఘించిన కేసులలో బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనేవిధానం రూపొందించాలి.

5) ప్రజలు, రాజకీయ నాయుకు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు, మూడు ప్రాథమిక సత్యాలును స్పష్టంగా తెలుసుకోవాలి.

అన్ని జిల్లాల, జోనల్ క్యాడర్లకు సంభందించి రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన జరిగితే, ఆ ప్రభుత్వం రాష్ట్ర మొత్తం పై ఉంటుంది.

రాష్ట్రం మొత్తంలోని 23 జిల్లాలు, ఆరు జోన్లులోని మొత్తం స్థానిక అభ్యర్దులు, చూచించిన రక్షణ మార్గాల వలన ప్రయోజనం పొందుతారు.

ఆరు సూత్రాల పథకంలో భాగంగా ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వు సున్నితమైన రాజకీయ ఒప్పందం, దీనిపైన రాష్ట్ర సమగ్రత ఆధారపడి యున్నది. కనుక సంకుచిత, వ్యక్తి గత ప్రయోజాలను, ప్రతిఫలాలను ఇది అధికమించాలి.

5.26.06 రాష్ట్రపతి ఉత్తర్వులు, జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 అమలు: కమీషన్ అభిప్రాయం.

ఏక సభ్యకమీషన్ ప్రకారమే రాష్ట్రపతి ఉత్తర్వులను, జి.ఓ.ఎం.ఎస్. నెం.610ని ఏవిధంగా అమలు చేయాలనే విషయం అర్ధం చేసుకోవడం. ఎంతైనా ముఖ్యం. రాష్ట్రపతి ఉత్తర్వులు ఉల్లంఘన అంశాలపై చర్యతీసుకొవలసిన 18 అంశాలను కమీషన్ గుర్తించింది. కమీషన్ కనుగొన్న విషయాలను పరిశీలించినట్లయితే అవి రాష్ట్రమంతా వర్తించి ఉన్నయని, కనుగొన్న ఈ విషయాలకు సంభందించి పరిహార చర్యలను అమలు చేయడం. ఒక సంఘటిత. ప్రభావతంతమైన చర్య.

1వ సంపుటిలోని బి–విభాగంలో, ప్రత్యేకించి జి.ఒ.ఎం.ఎస్ నెం. 610 ను అమలు పరచడానికి ఏమి చేయాలనే విషయాన్ని కమిటీ వివరించింది. ఇచ్చట, కమీషను తెలియజేసిన దేమిటంటే, ఒక వేళ ప్రభుత్వం 5, 6 జోనులకు కేటాయించిన స్థానికేతర్లును స్వస్థలానిక పంపే చర్యను తీసుకున్నట్లయితే, అది జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 లోని 5(1) పేరా అమలుకు

ప్రాధాన్యతనిచ్చినట్లవుతుంది. జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 లోని పేరా 5 లోని 7నుండి 13 సబ్-పేరాలపై (రెండింటిని కలుపుకొని) చర్యలు పూర్తవుతాయి. లేదా అసలు తప్పన్న కావు. 2 నుండి 6 సబ్‌పేరాలు రాష్ట్రపతి ఉత్తర్వులోని అతిక్రమణలో బాగంగా వున్నాయి. వీటిని 18 రకాల అతిక్రమణలకు తెలియజేసిన ప్రత్యుపాయ చర్యలను అమలుపరచినట్లయితే వాటిని సరిచేయవచ్చును. అందుచేత, కమీషన్ అభిప్రాయ పడినట్లుగా, రాష్ట్రపతి ఉత్తర్వు, జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 లను సంయుక్తంగా అమలు చేయడానికి ఈ క్రింది విధంగా చేయవచ్చును.

(ఎ) 18 రకాల వ్యత్యాసాలపై ప్రత్యుపాయ చర్యలను చేపట్టడం.

బి) 18.10.1975 తరువాత 5, 6 జోన్‌లకు కేటాయించిన స్థానికేతరులను గుర్తించడం, తిరిగి స్వస్థలానికి పంపడం.

5.26.07 కమీషన్ నివేధికను అమోదించడానికి తీసుకొన్న చర్యలు

కమీషను నివేధికను ఆమోదించడానికి ఈ క్రింది చర్యలను చేసట్టడమైనది.

కమీషను సిఫార్సులను పరిశీలించడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 10 ఆగష్టు 2001 తేదిగల జి.ఓ.ఎం.ఎస్. నెం. 328 ల ద్వారా ఒక “మంత్రుల బృందం” (జి.ఒ.ఎం.)” ను ఏర్పాటుచేసింది. శాఖల అధిపతులనుండి. సచివాలయం నుండి శాల అధిపతులనుండి ప్రతిపాదనలను పొందడం ద్వారా ఏక సభ్య గిర్‌గ్లాని కమీషన్ నివేదికను క్రోడికరించడానికి, వారి నివేదికను జిఒఎం 23 సమక్షంలో వుంచడానికి ప్రభుత్వం అధికారుల కమిటి నొక దానిని ఏర్పాటు చేసింది.

23. జి.ఒ.ఆర్.టి. 1878, జి.ఏ. ఎం.సి) శాఖ, తేది: 12-04-2005 అదికారులు కమిటి తమ నివేధికను జి.ఒ.ఎం.కు సమర్పించాలి. అధికారుల కమీటి నివేధికను పరిశాలించిన మీదట, జి.ఓ.ఎం. సిఫార్సులతో కూడిన తమ స్వంత నివేధికను ప్రభుత్వనాకి సమర్పించింది. 04.03.2006 తేదిగల, జి.ఒ.ఎం.ఎస్.నెం. 72 ద్వారా ఒ.ఎం.సి (ఎస్‌పిఎఫ్) తుది నివేదిక ఆధారంగా ప్రభుత్వం జిఒఎం నివేదికను ఆమోదించింది.

సదరు జి.ఒ.ఎం. నెం. 72 ను, 16 మార్చి, 2006 తేది గల జి.ఓ.ఎం.ఎస్. నెం. 116 ప్రకాలరం నిలుపుదల చేయడమయింది.

రాష్ట్ర ప్రభుత్వం, 7 ఆగష్టు, 2006 తేదిన జరిపిన సమావేశాలలో, ఏక సభ్య కమీషను సిఫార్సుల అమలుపై స్థాయి స్థితిని పును: సమీక్షించి, ఒఎంసి నివేదికను తదుపరి సరిశాలను నిమిత్త కొందరు అధికారులతో కూడిన ఒక కమిటీని నియమించాలిని నిర్ణయించింది. ప్రభుత్వ ఉత్తర్వు 24 తేదికి ఒక వారం లోపున తమ నివేదికను సమర్పించాలని కమిటీని ఆదేశించడమైనది.

సదరు కమిటీ తన నివేధికను 10 ఆగస్టు, 2006 తేదిన సమర్పించింది.

24. జి.ఒ.అర్.టి. నెం. 4173, జి.ఏ. (ఎం.సి) శాఖ, తేది. 07-08-2006

మొత్తం అంశాన్ని ప్రభుత్వం పరిశీలించిన మీదట లేఖలో పేర్కొన్నట్లు ఖచ్చితంగా, 1975, రాష్ట్రపతి ఉత్తర్వుకు అనుగుణమైన స్ఫూర్తితో, ఏక సభ్య కమీషను (ఎస్‌పిఎఫ్) నివేదికలోని సవివరమైన సిఫార్సులు, సూచనలు దృష్టిలో వుంచుకొని, 4.10.2006 తేదిగల జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 ని అమలు చేయాలని నిర్ణయించింది. ఆకారణంగా ప్రభుత్వం ఏక సభ్య కమీషను (ఎస్.పి.ఎఫ్.) నివేధికను అమలు పరచడానికి ఉత్తర్వులు పరంపరను జారీచేసింది. జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 ని అమలు చేసేందుకు తగిన దిద్దుబాటు చర్యలును చూచించిడానికి ఆంధ్రప్రదేశ్ శాసన సభ 2003 సంవత్సరంలో ఒక సభావ్యవహారాల సంఘాన్ని కూడ ఏర్పాటు చేసింది. సభావ్యవహారాల సంఘం 17 మార్చి, 2003 మరియు 14 నవంబరు, 2003లలో వరుసగా రెండు నివేదికలను సమర్పించింది. సభా వ్యవహారా సంఘం సిఫార్సుల ప్రాథమికంగా గృహ, పాఠశాల విద్య, రెవిన్యూ (ఎక్సైజ్) శాఖలకు వర్తించేవి. వాటిని సంబంధిత శాఖలు అమలుచేశాయి. జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 ని అమలును పర్యవేక్షించేందుకు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎం.ఎల్.ఎ, అధ్యక్షతన మరోక సభావ్యవహారాల సంఘాన్ని ఏర్పాటు చేయడమయింది.

25. జి.ఓ.ఎం.ఎస్. నెం. 548, జి.ఏ (ఎం.సి) శాఖ, తేది: 04-10-2006

5.27 ఏక-సభ్య కమీషను నివేదిక అమలు

5.27.01 గత నాలుగు సవంత్సరాలో (2006 నుండి), ఏక సభ్య కమీషను (ఎస్.పి.ఎఫ్) నివేదికను అమలు చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టింది. ఈ క్రింది వాటి కోసం ప్రభుత్వం ఆదేశ్యాలను జారిచేసింది.

– 04-10.2006 తేది గల, జి.ఏ. (ఏం.సి) శాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం. 549 ద్వారా 51 నుండి 102 వరకు గల శాఖల అధిపతుల సంఖ్యను హేతు బద్ధం చేయడం.

– శాఖల అధిపతులు / సచివాలయం శాఖలలో డిప్యూటేషన్/ పదవీ గడువు ముగిసినందున / ఇతర విధి నిర్వహాణ నియామాకాలపై నియమాకాలు చేసేటప్పుడు "నిష్పక్షపాత వాటా సూత్రం" ను నిర్వహించడం.

– భారీ అభివృద్ధి ప్రజెక్టులు / రాష్ట్రస్థాయి కార్యలయాల జాబితాను తాజా పరచడం.

– అంతర్గత స్థానిక సిబ్బంది బదిలీలను రాష్ట్రపతి ఉత్తర్వులోని నిబందనల ప్రకారంగా జిల్లాలకు సంబంధించి నియామకపు యూనిట్లుగా స్థానికేతరుల శాతాన్ని 15కు, జోనుకు సంబంధించి. ఈ శాతాన్ని 25కు పరిమితం చేస్తూ క్రమ బద్ధీకరించాలి.

– శాఖల అధిపతుల కార్యలయాల్లో ఒంటరిగా పరిపాలక విధులను నిర్వహిస్తున్న వ్యక్తుల సంఖ్యను దృష్టిలో వుంచుకొని సిబ్బంది సంఖ్యను నిర్ణయించాలి.

– స్థానిక స్థితి ప్రకారంగా వర్క్ చార్జ్‌డ్ సిబ్బందిని క్రమబద్ధం చేయాలి.

– రాష్ట్రపతి ఉత్తర్వులలో స్థానిక ప్రాంతం/స్థానిక అభ్యర్థికి ఇచ్చిన నిర్వచనానికి అనుగుణమైన కారుణ్య నియామకాలను జరపాలి

– రాష్ట్రపతి ఉత్తర్వులోని మొదటి అనుచూచితో నిర్వచించినట్లుగా పంచాయితి ప్రాంతానికి బదులుగా రెవిన్యూ గ్రామాలను హైదరాబాదు నగరంలో చేర్చాలి. మునుపటి పంచాయితీలకు చెందిన రెవిన్యూ గ్రామాల వివరాలను రెవిన్యూ శాఖ సమకూర్చాలి. ఆమేరకు రాష్ట్రపతి ఉత్తర్వును సవరించాలి.

– అన్ని పట్టణాభివృద్ది సంస్థలు అవి ఏర్పాటయిన తేది నుండి రాష్ట్రపతి ఉత్తర్వు పరిధిక్రిందకు వస్తాయి.

– ఇక నుండి రాష్ట్రపతి ఉత్తర్వును ఏదేని "స్వతంత్ర జోన్" గా నిర్వచించడమవుతుందని వివరణను జారి చేయడమయింది. ఆకారణంగా 26 మొదటి అను చూచికలో తెలియజేసినట్లుగా హైదరబాద్ నగరాన్ని ప్రాంతాలతో కూడిన ఒక యూనిట్‌గా రాష్ట్రపతి ఉత్తర్వు తెలియజేస్తున్నదని తదుపరి వివరించడమయింది.

– 1975 నాటి పదవి హెూదాను, ఆపదవి 27ని గెజిటింగ్ చేసిన తర్వాత కూడ కొనసాగించాలి.

– ఏక సభ్య కమీషన్ (ఎస్.పి.ఎఫ్) 28 సిఫార్సుల ఆధారంగా జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 అమలును పర్యవేక్షించడానికి "మంత్రుల బృందాన్ని" ఏర్పాటు చేయాలి.

– జి.ఓ.ఎం.ఎస్. నెం. 610 29 అమలును పర్యవేక్షంచడానికి ఒక "అమలు, పర్యవేక్షణ సంస్థ" ను ఏర్పాటు చేయాలి.

– రాష్ట్రపతి ఉత్తర్వులను అతిక్రమిస్తూ నియమకమైన స్థానికేతరులను వారు వాస్తవంగా చెందినట్టి 30 వారి సంబందిత లోకత కేడర్‌లకు తిరిగి పంపాలి.

26. సర్కులరు మెమో నం. 97462/ ఎం.సి/2004-50, జి.ఏ. (ఎం.సి) శాఖ, తేది 04.10.2006.

27. యు.ఒ. నోటు నం. 97462/ఎం.సి/ 2004-51, జి.ఏ. (ఎం.సి) శాఖ, తేది 04.12.2006

28. జి.ఓ.ఎం.ఎస్. నెం. 778, .జి.ఎ (ఎం.సి) శాఖ, తేది 13.12.2006.

29. జి.ఓ.ఎం.ఎస్. నెం. 779, .జి.ఎ.(ఎం.సి) శాఖ, 13.12.2006

30. జి.ఓ.ఎం.ఎస్. నెం. 674, .జి.ఎ.(ఎం.సి) శాఖ, 7.9.2007

స్థానికుల 31 ప్రయోజనాలను పరిరక్షించడానికి 1975 తర్వాత గెజిటెడ్ చేసిన పదవుల విషయాలలో స్థానికుల నేరు నియమకాలలో 70 శాతం రిజర్వేషనును పాటించాలి.



– స్థానికులు కానటువంటి కేడరులో కారుణ్య నియామకాల క్రింద నియామకాలలో, వారి స్థానిక కేడరు 32కు బదిలి

5.31 సుప్రీంకోర్టు ఉత్తర్వుపై తీసుకున్న తదుపరి చర్య

5.31.01

రివ్యూ పిటిషన్ రద్దు తర్వాత, 1975, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధి (స్థానిక కేడర్ ఏర్పాటు, నేరు నియామకాల క్రమబద్ధీకరణ) ఉత్తర్వులోని 14వ పేరాలోని (ఎఫ్) ఖండాన్ని తొలగించవలసిందిగా భారత రాష్ట్రపతి ఆమోదం తీసుకొనేందుకు కేంద్రప్రభుత్వం హోంమంత్రిత్వశాఖను అభ్యర్థించడానికి 2010, మార్చి 18వ తేదీనాడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్రపతి ఉత్తర్వులోని 14వ పేరాలోని (ఎఫ్) ఖండం క్రింద నిబంధనను తొలగించడవలసిందిగా 22-03-2010 తేదీనాడు తన డి.ఒ.నెం.40927/ఎంసి-1/2009-2 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కేంద్రప్రభుత్వ హోంమంత్రిత్వ శాఖకు లేఖను వ్రాయడమైంది. సివిల్ సర్వీసులలో పదవుల నియామకాల కోసం హైదరాబాద్ ఒక ఫ్రీజోన్ అనే అపోహను తొలగించడానికి ఇది అవసరమని ఈ లేఖలో ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. కావున, 14(ఎఫ్) పేరాలో ఉన్నటువంటి అంశాన్ని రద్దు చేసే విషయం లేదా మినహాయింపుతో కొనసాగించాలా అనే విషయం ప్రస్తుతం కేంద్రప్రభుత్వ సమక్షంలో ఉన్నది.

5.31.02

ఇదివరకు పేర్కొన్న విధంగా, గత నాలుగు సంవత్సర కాలాలలో జరిగిన పురోగతిని, ఏకసభ్య కమిషన్ సిఫారసులను అమలు చేయడానికి తీసుకున్న చిత్తశుద్ధి గల చర్యలను కమిటీ గమనించింది. ప్రభుత్వం, 18,856 మంది ఉద్యోగులను స్వస్థలాలకు పంపడానికి గుర్తించగా, వారిలో 14,784 మంది ఉద్యోగులను ఇప్పటికే స్వస్థలాలకు పంపడమయింది. ఇది చిత్తశుద్ధితో నిర్వహజంచినదే కాకుండా రాష్ట్రపతి ఉత్తర్వును అమలు చేయడానికి అన్ని ప్రయత్నాలు జరిగాయని కూడా తెలియవస్తుంది.

5.31.03

సిసిఎస్ఎపి ఏర్పాటు తర్వాత, ప్రభుత్వ ఉపాధికి సంబంధించి మూడు ఆందోళనలు జరిగాయి. 2010, సెప్టెంబరులో తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికి 42 శాతం వరకు ఉద్యోగాలను రిజర్వు చేయాలని గ్రూప్-1 పదవుల కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్క్రీనింగ్ పరీక్షను వాయిదా వేయాలని తెలంగాణ ఉద్యమకారులు, ఉస్మానియా విశ్వవిద్యాలయ సంయుక్త కార్యాచరణ కమిటీ ఆందోళనను చేపట్టింది. ఇందుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం నుండి ఒక నివేదికను పొందడమయింది. ఆ వివరాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

'నిర్ధారిత సమయంలో 1.91 లక్షల మంది దరఖాస్తుదారుల కోసం పరీక్షను నిర్వహించేందుకు ఎపిపిఎస్‌సి 445 కేంద్రాలను ఏర్పాటు చేసింది, ఇందులో 246 కేంద్రాలు తెలంగాణ ప్రాంతంలో ఉన్నవి. ఈ పరీక్షలు నిర్వహించింది.

కొన్ని చెదురుమదురు సంఘటనల మినహా సెప్టెంబరు 5వ తేదీన ప్రశాంతంగా పరీక్షను నిర్వహించింది. హైదరాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బిఇడి కళాశాలలోని పరీక్షా కేంద్రంలో, పరీక్ష హాల్‌లోకి తెలంగాణ విద్యార్థులు ప్రవేశించి, ప్రశ్న పత్రాలను చించివేయడం జరిగింది. రాష్ట్రంలో మొత్తం హాజరయినవారు 43.9 శాతం కాగా తెలంగాణలో సుమారు 39.6 శాతం.

హైదరాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయాలలోని బిఇడి కళాశాల సెంటరుగా ఉన్న విద్యార్థులందరికీ, వీరికే కాకుండా సెప్టెంబరు 23వ తేదీనాడు లేదా అంతకన్నా ముందు తేదీన మరల పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నట్లుయితే సెప్టెంబరు 5వ తేదీన తెలంగాణ బంద్ కారణంగా అల్లర్ల వల్ల పరీక్షను వ్రాయని వారికి కూడా తిరిగి గ్రూప్-1 పరీక్షను మరలా నిర్వహించాలని ఎపిపిఎస్‌సి సెప్టెంబరు, 14న నిర్ణయించింది. హైదరాబాద్‌లోని 3 కేంద్రాలలో 25-10-2010 లేదీన పరీక్ష వ్రాయాలని అనుకున్న వారందరికీ మరల పరీక్షను నిర్వహించింది, 1037 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.

5.31.04

తెలంగాణ ప్రాంతం అడ్వకేట్లకు హైకోర్టు, ట్రిబ్యునల్‌లలో 42 శాతం న్యాయ అధికారుల పదవులను ఇవ్వాలని 2010, ఫిబ్రవరి నుండి అడ్వకేటు జనరల్, రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాంతం అడ్వకేట్లు అభ్యర్థించారు. 13-9-2010 తేదీన,

ఈ డిమాండ్ల సాధన కోసం హైకోర్టు ప్రాంగణంలో ముగ్గురు తెలంగాణా లాయర్లు నిరవధిక నిరాహారదీక్షకు పూనుకున్నారు. హైకోర్టు లాయర్ల ఆందోళనకు మద్దతుగా జంట నగరాలలో ముందస్తుగా తెలంగాణా లాయర్లు క్రింది స్థాయి కోర్టులను బహిష్కరించారు. అటు తర్వాత 2010 సెప్టెంబరు 15,16 తేదీలలో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్లు ప్రస్తావించిన డిమాండ్ల సాధన కోసం హైకోర్టుతో పాటుగా తెలంగాణ ప్రాంతంలోని అన్ని కోర్టులను వారు బహిష్కరించారు. ఇందువల్ల హైకోర్టులోని పనులు పూర్తిగా స్తంభించాయి. ఆందోళనకారులు కోర్టు ఆస్థిని కొంతమేరకు నష్టపరిచారు. అభ్యతరకరంగా తన కోర్టు హాల్‌లోకి ఆందోళన చేస్తున్న అడ్వకేట్లు కొంతమంది ప్రవేశించిన సంఘటనకు నొచ్చుకుని హైకోర్టు గౌరవ న్యాయమూర్తిగా జస్టిస్ శ్రీ సి.వి.నాగార్జున రెడ్డి గారు రాజీనామా చేసారు. 2010 సెప్టెంబరు 17వ తేదీన, నిరాహారదీక్ష చేస్తున్న అడ్వకేట్లు, వారి మద్దతుదారులను అరెస్టు చేయడమయింది. నిరాహారదీక్ష చేస్తున్నవారిని ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం నివారణ చర్యలను చేపట్టి, కోర్టు హాల్‌లోకి ప్రవేశించకుండా తెలంగాణ ప్రాంత అడ్వకేట్లను కట్టడి చేసింది.

5.31.05

ఈ సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో, హైకోర్టులో ప్రభుత్వ న్యాయ అధికారుల నియామకంలో ప్రాంతీయ , సాంఘిక సమతుల్యతను చేకూర్చే విధంగా సిఫారసులు చేయడానికి 1) డా॥జె.గీతారెడ్డి, ఐ& పిఆర్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, 2) శ్రీ మోపిదేవి వెంకట రమణరావు, న్యాయ, కోర్టుల శాఖ మంత్రి, 3) శ్రీ పి.రామచంద్రారెడ్డి, అటవీశాఖ మంత్రిలతో కూడిన ఒక కమిటీని నియమించడమయింది. అడ్వకేట్లు, మంత్రుల కమిటీ మధ్య చర్చల తర్వాత, న్యాయ అధికారుల నియామకాలలో సమాన ప్రాతినిధ్యం జరిగే విధంగా చూడాలని నిర్ణయించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బలహీన వర్గాలకు, మైనారిటీలకు తగువిధంగా సమానత్వ ప్రాతినిధ్యాన్ని ఇస్తూ, స్థాయీ న్యాయవాదుల ఖాళీ పదవులను భర్తీ చేయాలని ఉత్తర్వులు జారీ చేయడమయింది.

5.31.06

ఇందుకు సంబంధించి, 11-11-2009 తేదీ గల డిఒ లేఖ నెం.327/ఎం(ఎల్ & సి, టిఇ, ఐటి, ఐఎఎస్) ద్వారా శ్రీ మోపిదేవి వెంకట రమణరావు, న్యాయకోర్టుల శాఖ మంత్రి, 6-11-2010 తేదీగల డిఒ లేఖ ద్వారా డా॥(శ్రీమతి) జె.గీతారెడ్డి, ఐ& పిఆర్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు కూడా స్థాయీ న్యాయవాదుల మొత్తం ఖాళీలు 69గా గుర్తించి, భర్తీ చేయడమవుతున్నదని, ఈ క్రిందివిధంగా నియామక ఉత్తర్వులు జారీ చేయడమయిందని కమిటీకి తెలియచేయడం జరిగింది.

తెలంగాణ = 30, రాయలసీమ = 11, ఆంధ్ర = 28

ఇందులో కుల/అల్ప సంఖ్యాక కూర్పు ఈ క్రిందివిధంగా ఉంది.

బి.సి.లు = 07, ఎస్.సిలు = 03, ఎస్.టిలు = 01, అల్ప సంఖ్యాక వర్గాలు = 01, బి.సిలు = 18 (ఇద్దరు మహిళలతో పాటు)

భవిష్యత్తులో కూడా ఇది ఒక చక్కని మార్గదర్శక సూత్రంగా పనిచేస్తుందని కమిటీ భావించింది.

5.31.07

5.30 పేరాలో చర్చించినట్లుగా, రాష్ట్రంలోని వివిధ జోన్‌లలో ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 1975, రాష్ట్రపతి ఉత్తర్వులోని 14(ఎఫ్) ఖండం ప్రకారం స్థానిక రిజర్వేషన్ ఏర్పాటు నుండి హైదరాబాద్ సిటీ పోలిస్‌తో పాటుగా కొన్ని పదవులను మినహాయించడమైంది. దీని అంతర్భావమేమిటంటే, ప్రభుత్వ ఉపాధికి సంబంధించి, ఈ ఖాళీలు రాష్ట్రమంతటా నుండి అభ్యర్థుల ఉపాధి కోసం ఉంటూ, ప్రతిభ ఆధారంగా భర్తీ చేయాలి. ఈ వాదనను 2002లోని సిఎ నెం. 5141 (పి.వి. రాధాకృష్ణ, ఇతరులు ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఇతరులు) 2002లోని సిఎ నెం.5142 (ఎం.భాస్కర్‌రెడ్డి, ఇతరులు .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఇతరులు), 2002లోని సిఎ నెం.5144 ( జి.జయప్రసాద్, ఇతరులు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఇతరులు), 2003లోని సిఎ నెం.2965 (బి.వెంకట్‌రెడ్డి .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఇతరులు)లో, 2009, అక్టోబర్ 9 తేదీగల తీర్పులో గౌరవ సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇటీవలే, హైదరాబాద్ సిటితో పాటుగా పోలీస్ శాఖలోని అన్ని రేంజిలలో 1269 పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ పదవుల కోసం పరీక్ష నిర్వహణను పోలీస్ శాఖ రాష్ట్ర స్థాయి రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. 2010, డిసెంబర్ 18,19

తేదీలలో పరీక్షను నిర్వహించాలి.

పరీక్ష జరగాల్సిన కొన్ని వారాలు ముందు, నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు అనగా తెలంగాణలోని కొన్ని జిల్లాలు కలిగిన జోన్-6 నుండి స్థానిక అభ్యర్థులతో మాత్రమే ఈ పదవులను భర్తీ చేయాలనే డిమాండ్‌ను లేవనెత్తుతూ ముఖ్యంగా విద్యార్థులు, యువత ద్వారా హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఆందోళన జరిగింది. ఆందోళన దృష్ట్యా, 19-11-2010 తేదీన ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వం పరీక్షను వాయిదా వేసింది. పరీక్షను వాయిదా వేసిన వెంటనే, పరీక్షను వాయిదా వేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా అభ్యంతరాలు, ధర్నాలు, రాస్తారోకోలు రూపంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో (కోస్తా, రాయలసీమ) ఒక వ్యతిరేక ఆందోళన జరిగింది. ఈ విషయంలో తుది నిర్ణయం అందవలసి ఉంది.

5.31.08

తెలంగాణా ప్రాంతం నుండి ఆశావహుల ప్రయోజనాలు, అవకాశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తూ నియామకాలలో గోచరించే అసమానతలు ఉన్నాయని న్యాయ నియామకాలకు సంబంధించి వివిధ విజ్ఞాపనలు కూడా సిసిఎస్ఎపి అందాయి. ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు ఇద్దరు మాజీ న్యాయమూర్తులతో కమిటీ ఈ విషయాన్ని గూర్చి లాంఛనప్రాయంగా చర్చించింది. పక్షపాతం లేదా దురభిమానానికి ఎటువంటి ఆస్కారం లేదని, నియమ నిబంధనలు, న్యాయానికి అనుగుణంగా అన్ని నియమాలు చేయడమయిందని తెలియవచ్చింది.

5.31.09

న్యాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ నియామకాలకు సంబంధించి, ప్రత్యేకంగా అడ్వకేటు జనరల్ విషయంలో కూడా సమస్యలను కమిటీకి వ్యక్తపరచడమయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు అయినప్పటి నుండి తెలంగాణ ప్రాంతం నుండి అడ్వకేటు జనరల్ పదవికి ఎవ్వరిని నియమించలేదు అని పేర్కొనడమయింది. అదే విధంగా, ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ లాంటి సంస్థలలో 1960 నుండి అధ్యక్షుడుగాని ఉపాధ్యక్షుడు గాని తెలంగాణ ప్రాంతం వారు లేరని తెలియచేయడమయింది. ఈ అంశాలను పరిశీలిస్తే, వీటిని ఆశ్చర్యకరమైన కాకతాళీయాలుగా లేదా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉద్దేశపూర్వకమైన అసాధారణ, తెలంగాణ ప్రజల విషయంలో వారికి వ్యతిరేక పక్షపాత వైఖరికి ఉదాహరణలుగా భావించవచ్చును. అంతేకాకుండా, తెలంగాణ ప్రాంతానికి రాష్ట్ర పరిపాలక ట్రిబ్యునల్‌లో తగినంత ప్రాతినిధ్యాన్ని కూడా ఇవ్వలేదని తెలియచేయడమయింది. వారి ఉద్దేశ్యంలో, కోస్తా ఆంధ్ర ప్రాంతానికి పక్షపాతాన్ని, వ్యతిరేకతను స్పష్టంగా తెలియచేస్తుంది. ఈ అంశంపై కమిటీ చర్చించి ఒక నిర్ణయానికి వచ్చింది, అదేమిటంటే, ఒక కాల వ్యవధిలో సంభవించిన చిన్న సంఘటనలే అయినప్పటికీ, పేట్రేగిన అంతర్గత ప్రాంతీయ ఉద్రిక్తతల ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో దీనికి భారీ చిహ్నాత్మక, ఉద్వేగరూపం వారు కలిగి ఉంటారు.

5.31.10

ప్రభుత్వ ఉపాధిలో వారికి యుక్తమైన అవకాశాలు వచ్చే విధంగా చూడడానికి, సమర్థవంతమైన రక్షణ కోసం తెలంగాణ ప్రజల డిమాండ్లను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు కేవలం పాక్షికంగా విజయవంతం అయి వుండవచ్చును. ఈ అంశానికి సంబంధించి కొన్ని ఇతర ప్రశ్నలు ఉత్పన్నం కావచ్చు.

ఎ) తదుపరి దిద్దుబాటు చర్యను తీసుకోవడం కోసం ఏదేని అవసరం ఉన్నదా, ఉన్నట్లయితే, ఏ చర్యలను సిఫారసు చేయవచ్చును.

బి) ప్రభుత్వ ఉపాధిలో రిజర్వేషన్ కోసం డిమాండ్ చేసే అంశం జనాభాలోని అత్యధిక విభాగానికి యుక్తమైనదని భావించవచ్చునా.

5.31.11

పైన ప్రస్తావించిన మొదటి ప్రశ్న అవునని ఒక సులభమైన నేరు సమాధానాన్ని తెలియచేస్తుంది. వాస్తవంగా శ్రీ జె.ఎంగిర్‌గ్లాని అతని నివేదికలో విశదీకరించిన అనేక వ్యత్యాసాలను సరిదిద్దడానికి, 5,6 రోజులలో గల స్థానికేతరులను గుర్తించి, వారిని వెనుకకు పంపడంలో గడిచిన 4 సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపి కృషి చేసింది.

5.29 రాష్ట్రపతి ఉత్తర్వు ఎం.ఎస్.నెం. 610 జీఓ అమలు స్థితి.

5.29.01 2001 జనాభా లెక్కలను స్థానిక/స్థానికేతర తాత్కాలిక జనాభా లెక్కలతో కమిషన్ సరిపోల్చినపుడు, 5,6 జోన్లలోని స్థానికేతరుల శాతం అతి తక్కువగానూ, 20 శాతం పరిమితి కంటే చాలా తక్కువగానూ, ఉన్నట్టుగా తెలియవచ్చింది. సమస్య ఎక్కడంటే సమిష్టి స్థాయిలో కాకుండా, సమిష్టిగా లేని స్థాయి ఉన్నట్లుగా కమిషను తేల్చి చెప్పింది. సమిష్టిగా లేని స్థాయిలో ఉపాధ్యాయ కేటగిరీలోనూ (పాఠశాల విద్యాశాఖ), ఆరోగ్య శాఖలోని పేరా మెడిక్స్ లోనూ అత్యధికంగా స్థానికేతరులు చేరినట్లుగా కమిషను గుర్తించింది. తిప్పి పంపివేయడానికి గుర్తించిన ఉద్యోగుల (18,856) శాఖ వారి వివరాలను మనం గమనించినపుడు ఓఎంసి చేసిన తాత్కాలిక అభిప్రాయాన్ని ఇది ధృఢపరుస్తుంది. వీరిలో ప్రస్తుతం 14,784 ఉద్యోగులను తిప్పి పంపివేసినట్లుగా అర్థమవుతుంది.

5.29.02 తిప్పి పంపివేయడానికై పాఠశాల విద్య (9693), వైద్య (1168) శాఖల నుండి గరిష్ఠ సంఖ్యలో స్థానికేతరులను గుర్తించడం జరిగింది. ఆ ప్రకారంగా రాష్ట్రపతి ఉత్తర్వులలోని 7వ పేరాలో పేర్కొన్నట్టి 'స్థానిక అభ్యర్థి' నిర్వచనానికి లోబడి ఎంఎస్‌నెం. 610 జీఓ లోని 5(1) పేరాను ఎక్కువగా అమలు పరచడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వం 4 సంవత్సరాల కాలంలో జారీ చేసిన వివిధ జీఓల ద్వారా ఏకసభ్య కమిషన్‌ను ఇచ్చిన నివేదికలో పేర్కొన్నట్టి 18 విషయాలలో కనీసం 16 విషయాలకు సంబంధించి ప్రత్యక్షంగా జరిగిన ఉల్లంఘనలకు సమాధానం చెప్పినట్లుగా కనబడుతుంది. అయితే, గత 26 సంవత్సరాల కాలంలో రాష్ట్రపతి ఉత్తర్వు ఎంఎస్ నెం 610 జీఓ అమలు చేయనపుడు దానిని న్యాయస్థానాలలో ఎప్పుడూ తీవ్రంగా సవాలు చేయలేదన్న విషయాన్ని గమనించాలి.

5.30 రాష్ట్రపతి ఉత్తర్వు నుండి కొన్ని ఉద్యోగాలను మినహాయిస్తూ 2009లో జారీ చేసిన సుప్రీంకోర్టు ఉత్తర్వు.

5.30.1 రాష్ట్రపతి ఉత్తర్వు లోని 14వ పేరా, కొన్ని తరగతుల ఉద్యోగాలను రాష్ట్రపతి ఉత్తర్వు అమలు నుండి మినహాయిస్తుంది. అంటే, ఈ ఉద్యోగాలకు సంబంధించి ఏదేని స్థానిక ప్రదేశంలోని స్థానికులకు రిజర్వేషన్ కల్పించడానికి వీలు లేదని అర్థం. ఈ ఉద్యోగాలలో అత్యధికం హైదరాబాద్‌లో ఉండడం వలన, హైదరాబాద్‌లో ఉండే స్థానికులకు రిజర్వేషన్ ప్రయోజనాన్ని కల్పించడం లేదనే భావన చోటుచేసుకుంది. 6 వర్గాల ఉద్యోగాలను (14(ఎ) నుండి 14 (ఎఫ్)) 14వ పేరా మినహాయించినప్పటికీ హైదరాబాద్ సిటీ పోలీసు చట్టం, 1348 ఎఫ్ లోని 3 (బి) విభాగంలో నిర్వచించినట్లుగా పోలీసు అధికారి ఉద్యోగాలకు సంబంధించి 14 (ఎఫ్) క్రింద జారీ చేసిన మినహాయింపు ఇటీవల పరోక్షంగా కాకపోయినా సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది.

5.30.2 పి.వి రాధాకృష్ణ, ఇతరులు వెర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఇతరులు ((2010) 1 ఎస్‌సిసి 11)) విషయంలో సుప్రీంకోర్టు, హైదరాబాద్ సిటీ కేడరుకు చెందిన పోలీసు అధికారుల నియామకాలకు సంబంధించిన సర్వీసు విషయాన్ని విచారించే సమయంలో 14వ పేరా భావాన్ని పరిశీలించి, రాష్ట్రపతి ఉత్తర్వులో (14వ పేరా ) త్రోసిపుచ్చే ప్రభావం ఇతర రాజ్యాంగ పరమైన, చట్టబద్ధమైన నిబంధనలు ఉన్నాయని గమనించింది. ప్రస్తుత కేసులో పి.వి రాధాకృష్ణను హైదరాబాద్ నగరం (7వ జోన్)లో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా జరిగింది. దరిబిలా రాష్ట్రప్రభుత్వం 15-12-1997 తేదీన ఎంఎస్ నెం. 349 ప్రభుత్వ ఉత్తర్వు (జీఓ) ను జారీ చేసింది. దీని ప్రకారంగా హైదరాబాద్ నగర పోలీసులోని కొందరు పోలీసు ఇన్‌స్పెక్టర్లను వెనుకకు బదిలీ చేయడం/ వారి మాతృ కేడర్లకు తిరిగి పంపివేయడం జరిగింది. బదిలీ చేయబడిన పోలీసు అధికారులు తమను ముందుగా నియమించబడిన రేంజ్‌లకు తిరిగి బదిలీ చేసిన ప్రభుత్వ చర్య చట్టవిరుద్ధమైన , ఇష్టానుసారంగా, పక్షపాతంగానూ చేసినదిగా ఉన్నదన్న కారణంతో ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునల్‌లో సదరు జీఓను సవాలు చేశారు. హైదరాబాద్ సిటీ పోలీసు ఉద్యోగాల విషయానికి సంబంధించి ప్రత్యేకమైన, స్వతంత్రమైన నియామకాన్ని చేపట్టడం జరుగుతున్న ఫ్రీ జోన్‌గా హైదరాబాద్ నగర పోలీసును పరిగణించబడుతుందన్న కారణాలపై 28-6-2001 తేదీన ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునల్ తన ఉత్తర్వులో హైదరాబాద్ నగర పోలీసు 6వ జోన్‌లోభాగంగా ఉందన్న దరఖాస్తుదారుల వాదనను తిరస్కరించింది.

5.30.3 దరఖాస్తుదారులు వివిధ రిట్ పిటీషన్లను దాఖలు చేయడం ద్వారా ట్రిబ్యునల్ ఉత్తర్వులను సవాలు చేశారు. 22-11-2001 తేదీన హైకోర్టు ఫుల్ బెంచ్ వీటిని విచారించి పరిష్కరించింది. హైదరాబాద్ నగర పోలీసుకు ప్రత్యేక కేడరు ఉన్నదా లేక అది హైదరాబాద్ జిల్లాతో సహా 6వ జోన్‌లోనికి వస్తుందా అన్న ప్రశ్నపై ఫుల్ బెంచ్ ఈ క్రింది విధంగా

అభిప్రాయపడింది.

"రాష్ట్రపతి ఉత్తర్వు 3(6) పేరా ననుసరించి పోలీసుదళంలోని సభ్యులకు హైదరాబాద్ నగరానికి సంబంధించి ఒక ప్రత్యేక కేడరును ఏర్పాటుచేయడం జరుగనందున, హైదరామాద్‌కు కేటాయించిన లేదా నియమించబడిన పోలీసు దళ సభ్యులకు హైదరాబాద్ జిల్లా కేడరుకు లేదా 6వ జోన్‌లోని జోనల్ కేడరుకు కేటాయించినట్లుగా లేదా నియమించినట్లుగానూ భావించాలి".

5.30.4 పై పరిశీలనాధాంగా ఫుల్ బెంచ్ 13 అభిప్రాయాలను రికార్డు చేసింది. వాటిలో ఈ క్రింది 3 ప్రధానమైనది.

ఎ) "రాష్ట్రపతి ఉత్తర్వులలోని 3 (6) పేరా అర్థంలోనికి వచ్చే విధంగా హైదరాబాద్ నగరానికి ఏ విధమైన ప్రత్యేక కేడరును ఏర్పాటుచేయడం జరుగలేదు.

(బి) హైదరాబాద్ నగర చట్టం 1348 ఫస్లీ 3(బి) విభాగంలో నిర్వచించినట్లుగా పోలీసు అధికారి పదవికి ఏవిధమైన నియామకం జరగలేదు. ఆ విధంగా రాష్ట్రపతి ఉత్తర్వులోని 14 (ఎఫ్) పేరా క్రింద పోలీసు అధికారి ఉద్యోగానికి ఏ వ్యక్తినీ వాస్తవంగా నియమించడం జరగలేదు.

(సి) పదోన్నతిపై లేదా నేరు నియామకంపై హైదరాబాద్ నగర పోలీసు వ్యవస్థలలో పనిచేస్తున్న ఇన్ స్పెక్టర్లను జోనల్ కేడరులో 6వ జోన్‌కు చెందిన వారుగా పరిగణించాలి.

5.30.05 బదిలీ/తిప్పి పంపివేసే ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. పై 3 అభిప్రాయాలు రాష్ట్రపతి ఉత్తర్వు 14(ఎఫ్) పేరాలో ఉన్నట్టి మినహాయింపు భావ వైశాల్యం, అవకాశాన్ని పరిమితి చేయడం అవుతుంది. పై ఉత్తర్వుతో నష్టపోయిన పి.వి రాధాకృష్ణ సుప్రీంకోర్టుకు అప్పీలు చేశారు. హైకోర్టు ఫుల్ బెంచ్ వెలిబుచ్చిన పై 3 అభిప్రాయాలు నిలదొక్కుకోలేనివి అది సుప్రీంకోర్టు 9-10-2009 తేదీ గల తన ఉత్తర్వులో వాటిని రద్దు చేసింది. సుప్రీంకోర్టు తన తీర్పులో తెలియజేసిన కారణాలు క్రింది విధంగా ఉన్నాయి.

31. హైకోర్టు ఫుల్ బెచ్ రికార్డు చేసిన (బి), (సి), (డి) అభిప్రాయాలు న్యాయరీత్యా సరైనవా, సమర్థనీయమైనవా అని మనం ప్రస్తుతం పరిశీలించాలి. ప్రత్యేక కేడరు ఏదీ ఏర్పాటుచేయలేదని, హైదరాబాద్ చట్టం క్రింద ఎట్టి పోలీసు అధికారిని నియమించడం జరగలేదని, ఫుల్ బెంచ్ తెలియజేసిన అభిప్రాయాలు పోలీసు అధికారుల నియామకం కోసం జారీ చేసిన ప్రకటన, అపీలుదారు, అదే పరిస్థితిలో ఉన్న ఇతర వ్యక్తులకు చెందిన నియామకపు ఉత్తర్వులలో హైదరాబాద్ చట్టానికి సంబంధించిన ప్రస్తావన చేయలేదన్న ఆధారాంశంపై ఆధారపడి ఉన్నాయి. ఫుల్ బెంచ్ ఆ విధంగా తెలియజేస్తూ హైదరాబాద్ చట్టానికి సంబంధించిన ప్రస్తావన చేయలేదన్న ఆధారాంశంపై ఆధారపడి ఉన్నాయి. ఫుల్ బెంచ్ ఆ విధంగా తెలియజేస్తూ, హైదరాబాద్ చట్టంలోని 7వ విభాగాన్ని అనుసరించి పోలీసు శాఖలోని ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టరు, ఇతర సబార్డినేటులకు సంబంధించిన నియామకం, పదోన్నతి అధికారాలు హైదరాబాద్ నగర పోలీసు కమిషనరుకు ఉన్నాయని, సదరు విభాగానికి సంబంధించి 1959లో రూపొందించిన ప్రత్యేక నియమావళి ఉపోద్ఘాతంలో నిర్దిష్టంగా పేర్కొనడం జరిగిందన్న వాస్తవ విషయాన్ని గుర్తించడానికన విస్మరించింది. హైదరాబాద్ నగర పోలీసుకు సంబంధించినంత వరకు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లు మొదలైన వారికి సంబంధించి నియామకపు అధికారిగా పోలీసు కమిషనరు ఉంటారని, అట్టి అధికారంతో సబ్-ఇన్‌స్పెక్టరులతో సహా వివిధ సబార్డినేటు పదవులకు నియామకలను హైదరాబాద్ పోలీసు చేపడుతున్నారని, సదరు నియమావళిలోని 3వ నియమం స్పష్టంగా నిర్ధారిస్తుంది. సబ్ ఇన్‌స్పెక్టర్లుగా అపీలుదారులను నియమించడానికి సంబంధించి 1985 ప్రకటనలో సౌలభ్యం కోసఐ 93 పోస్టులను హైదరాబాద్ నగరానికి ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. సదరు ప్రాంతాన్ని 7వ జోన్ లేదా ఫ్రీజోన్‌గా పేర్కొనడం జరిగింది. దరిమిలా 1991, 1994 లో జారీ చేసిన ప్రకటనలలో కూడా సబ్ ఇన్‌స్పెక్టర్ల ఖాళీలను హైదరాబాద్ నగర పోలీసు రేంజికి ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. అపీలుదారులకు చెందిన నియామకదు ఉత్తర్వులను పోలీసు కమిషనరు జారీ చేశారు.

5.30.06 హైదరాబాద్ నగర పోలీసు కోసం ఒక ప్రత్యేక కేడరును రూపొందింంనట్లుగా ఇది తెలియజేస్తుంది. హైదరాబాద్ చట్టం 3 (బి) విభాగంలో నిర్వచించినట్లుగా, పోలీసు అధికారి పదవికి చేసే నియామకాన్ని సదరు చట్టంలోని 7వ విభాగాన్ని అనుసరించి డిజిగ్నేటెడ్ సమర్థ అధికారి చేపట్టడం జరిగింది. అందుచేత హైదరాబాద్ నగర పోలీసు ప్రత్యేక కేడరు లేదని,

హైదరాబాద్ చట్టం 3 (బి) విభాగంలో నిర్వచించినట్లుగా పోలీసు అధికారుల పదవికి సంబంధించి ఏ ఉద్యోగి లేరని తెలియజేయడం ద్వారా, రాష్ట్రపతి ఉత్తర్వు 14 (ఎఫ్) పేరాగ్రాఫ్‌లో ఉన్నట్టి మినహాయింపు క్లాజుకు సంబంధించి భావ వైశాల్యం అవకాశాన్ని తగ్గించుకోవడాన్ని ఫుల్ బెంచ్ సమర్థించుకొనలేదు".

5.30.07 ఆ విధంగా తెలియజేస్తూ సుప్రీంకోర్టు రాష్ట్రపతి ఉత్తర్వు 14 (ఎఫ్) పేరాలో ఉన్నట్టి మినహాయింపు ప్రాధాన్యతను పునరుద్ధరించింది. ఇట్టి సమయంలో సదరు ఉత్తర్వు క్రింద మినహాయించినట్టి పదవులకు కూడా రాష్ట్రపతి ఉత్తర్వు అమలు పొడిగింపుకు అనుకూలంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి ఉన్నట్లుగా కనబడుతుంది. పైన పేర్కొన్నట్టి సుప్రీంకోర్టు తీర్పుపై నెం. 238/241 రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేయడం జరిగింది. 16–3–2010 తేదీగల తన ఉత్తర్వులో సుప్రీంకోర్టు దానిని కొట్టివేసింది.

5.31.12 1975 సం.లో రాష్ట్రపతి ఉత్తర్వు జారీ చేసినప్పటినుండి గత 35 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థానిక కేడర్లు, జోనల్ కేడర్లు, మల్టీ జోనల్ కేడర్లు, వ్యవస్థాపక, ఈ కేడర్లకు కేటాయింపు, రిక్రూట్‌మెంటు కార్యవిధానాలు, కేడర్ల మధ్య బదిలీల కార్యవిధానాలు, పదోన్నతి కార్యవిధానాలు వంటి విస్తృతమైన పరిపాలన వ్యవస్థలను ఏర్పాటుచేసి, వందకుపైకా జీఓలను, ఆదేశాలను జారీ చేసింది. ఈ దశలో రాష్ట్రంలో పూర్తిగా పరిపాలనా పరమైన అనిశ్చితి ఏర్పడకుండా రాష్ట్రపతి ఉత్తర్వును సవరించడం సాధ్యం కాకపోవచ్చు లేదా అభిలషణీయం కాకపోవచ్చు. అంతేకాక గత నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన చర్చలు, చేసిన గొప్ప కృషి వల్ల వాస్తవంగా మంచి పేరు తెచ్చాయన్నదాన్ని అంగీకరించాల్సిన విషయం. ఇతర విషయాలతో పాటు పెద్ద మనుషుల ఒప్పందంలో అంగీకరించినట్టి విధంగా ఒక చట్టబద్ధమైన అధికారం గల తెలంగాణ ప్రాంతీయ కౌన్సిల్‌ను ఏర్పాటుచేసి ఉండినట్లయితే, తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రత్యేకించి గ్రూప్ 'సి', గ్రూప్ 'డి' పదవలకు సంబంధించిన అన్ని విషయాలలో ప్రయోజనకరంగా ఉండేది.

5.13.13. రెండవ ప్రశ్నను తిరిగి పరిశీలిద్దాం. గణాంకాల ప్రకారం ప్రభుత్వం ఉద్యోగాలు ఒక విషయమా. 2001 జనాభా లెక్కల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ జనాభా 762 లక్షలు. ఇందులో ఉద్యోగులు 348.64 లక్షలు. రాష్ట్రప్రభుత్వంలో లేదా ప్రభుత్వ ఉద్యోగాలలో దాదాపు 12.9 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని 2006లో చేసిన ఉద్యోగుల జనగణన వల్ల తెలియవచ్చింది. ప్రస్తుతం సౌలభ్యం కోసం రెండు భావనలు వ్యక్తం చేయవచ్చు.

ఎ) 2001 జనగణన సంఖ్యల మొత్తం జనాభాను 2006 ఉద్యోగుల జనగణన సంఖ్యలతో సరిపోల్చవచ్చు. (బి) ప్రభుత్వ ఉద్యోగాలలో నివాస యోగ్యత అంశం ప్రభుత్వ ఉద్యోగాలలోని పూర్తి సిబ్బందికి ఉపయుక్తంగా ఉంటుంది. 2006లోని ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి ప్రభుత్వ ఉద్యోగుల జనాభా 2001లోని మొత్తం జనాభాలో 1.7 శాతంగాషనో, 2001లో ఉద్యోగులలో దాదాపు 3.6 శాతంగాను వుంది. మొత్తం జనాభా, ఉద్యోగుల సంఖ్యలను పెంచి (2001తో పోల్చి చూసినట్లయితే 2006లో ఏ విధంగానూ పెరుగుతోందని ఎవరికైతే రిజర్వేషను ప్రయోజనాన్ని, పొడిగించుకునే వారిని మాత్రమే చేర్చుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించినట్లయిత ఈ శాతాలు ఇంకా తక్కువగానే ఉంటాయి. అంశం ఏమైనప్పటికీ, రాష్ట్రంలోని ఉద్యోగులతో ప్రభుత్వ ఉద్యోగులు చాలా తక్కువ శాతంగానూ, మొత్తం జనాభాలో అతి తక్కువ శాతంగానూ వున్నారు. గత రెండు దశాబ్దాలలో (1990–2010) భారత ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పులకు గురి కాగా, సంఖ్యాపరంగానూ, ప్రాముఖ్యత దృష్ట్యా నేపథ్యంలోకి ప్రభుత్వ ఉద్యోగాలను తోసివేసి, ప్రైవేటు రంగంలో అనేక ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు ద్వారాలు తెరుచుకున్నాయి. ఈ దశకంలో ప్రయివేటీకరణను లేదా ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వాములను పెంపొందించడంలో తోడ్పాటునివ్వడంతో పాటు, అనేక రంగాల నుండి రాష్ట్రం వైదొలగుతున్నందున, ప్రభుత్వ ఉద్యోగులు నిరుద్యోగానికి పరిష్కారంగా భావించరాదను. అందువల్ల గణాంకాల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు ఒక పెద్దవిషయం కానట్టయితే, రాష్ట్రంలోని కొన్ని రకాల పదవులలో నివాసం ఆధారంగా రిజర్వేషన్ అంశం కూడా చాలా చిన్న అంశమే. అయినప్పటికీ, తెలంగాణాకు సంబంధించి, దీనికున్న చారిత్రాత్మక ప్రాముఖ్యం దృష్ట్యా ఈ అంశాన్ని పరిశీలించవలసి ఉంటుంది. ప్రథమంగా, భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించినప్పటి నుండి ప్రజలలోను, రాజకీయ అధికార పరిధిలోనూ ప్రాంతీయ భయాలు, అసమానత ఉంది. రెండవది, ఉపాధి అవకాశాలలో

ప్రభుత్వ ఉద్యోగాలు ప్రధాన పాత్ర వహిస్తున్నప్పుడు ఆ ప్రాంతంలో తక్కువ స్థాయి విద్య ఉండడం, ఈ ప్రాంతంలో నివాసితులలో నాయకత్వ స్ఫూర్తి లేకపోవడం ఉంటున్నది. ఈ రెండు విషయాంశాలు కూడా ఈ విషయానికి చాలా గట్టి భావోద్వేగానికి గురిచేసింది. ఈ విషయాన్ని సమర్థవంతంగా వ్యవహరించకపోవడమనే వాస్తవం దృష్ట్యా, దానికి మరింత భావోద్వేగాలను జతచేయబడింధి. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలపై ప్రపంచీకరణ ప్రభావం దృష్ట్యా పూర్తి పరిస్తితిపై ప్రస్తుతం, తద్వారా సాంఘిక ఆర్థిక సమీక్షలు ఉద్భవించడం, ఆధునిక రాష్ట్ర అవశ్యకతల దృష్ట్యా సమీక్షించవలసి వచ్చింది.

5.32. సారాంశం

5.32.01 ఈ కమిటీ అన్ని వాస్తవాలను స్టేక్ హోల్డర్లందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోని, ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి, విశ్లేషించిన తర్వాత ఈ క్రింది విధంగా అభిప్రాయపడింది.

1) ప్రభుత్వ ఉపాధి, పనిచేస్తున్న జనాభాలో చూస్తే చాలా తక్కువ శాతంగానూ, మొత్తం జనాభాతో పోలిస్తే, అతితక్కువ శాతంగా వుంటుంది.

2) 1990 నుండి 2010 మధ్య రెండు దశాబ్దాల కాలం సామాజిక, ఆర్థిక రంగాలు మార్పులకు లోనయి, త్వరితగంగా విస్తరించిన ప్రయివేటు రంగంలో ఉపాధి అవకాశాలు అపరిమితంగా పెరిగి, ప్రభుత్వ ఉద్యోగాల నేపధ్యాన్ని సంఖ్యాపరంగా అలాగే వాటి ప్రాముఖ్యతను వెనక్కి నెట్టింది.

3) పరిపాలన విభాగంలోని గ్రూపు ఎ, బి ఉద్యోగానికి 'ప్రాంతీయ రిజర్వేషను' కోసం వస్తున్న డిమాండ్లు తీవ్ర జాతీయ సంక్లిష్టతలకు దారి తీసింది. ఇది వీలు కాదని కనగొనడమయింది.

4) అంతేకాక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన సందర్భంలో హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధికి సంబంధించి 1975 రాష్ట్రపతి ఉత్తర్వు, సంబంధిత జీఓలు, హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వుల వంటి ప్రస్తుతమున్న నిర్వహణ అంశాలపై సముచిత న్యాయసలహా అవసరమైనట్టి తదుపరి చర్యలను తీసుకోవలసి వుంటుంధి.

5) రాష్ట్రంలోని న్యాయవాదుల నుండి స్టాండింగ్ కౌన్సిల్/న్యాయాధికారులు నియమించే విషయాన్ని పరిశీలించేందుకు రాష్ట్రప్రభుత్వం మూడు విభిన్న ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ఏర్పాటుచేసినట్టి ముగ్గురు మంత్రుల కమిటీ, ప్రాంతీయ, సాంఘిక న్యాయం, సమానత్వం అంశాలను తీసుకొని కొన్ని సిఫారసులను చేయడం సంతృప్తికరంగా వున్నాయని గమనించడమయింది. తెలంగాణ ప్రాంతంలోని న్యాయవాదులు, వారి విజ్ఞప్తులలోను, కమిటీతో వారి పరస్పర చర్చలలోను వారు తెలియజేసిన వివక్ష భావోద్వేగాలను తగ్గించడానికి దోహదపడతాయని ప్రభుత్వం ఈ సిఫారసులను పరిశీలిస్తుందని ఆశిస్తున్నాము. హైకోర్టు చేసినట్టి న్యాయస్థానాలలో నియమాకాల గురించి కమిటీ అభిప్రాయాలను పేరా 5.31.08 (ఐజిఐడి)లో నమోదు చేయడం జరిగింది.

5.32.02 అడ్వకేట్ జనరల్, పరిపాలన ట్రిబ్యునల్ అధ్యక్షుడు/సభ్యుల వంటి రాష్ట్రంలోని ఇతర కీలక నియామకాలలో కొంత ప్రాంతీయ సమతౌల్యాన్ని పాటించినట్లయితే అది ఉపయోగకరంగా ఉంటుందని కమిటీ అభిప్రాయపడింది. అదే విధంగా డైరెక్టరు కార్యాలయాలతో సహా సచివాలయంలోని ఉన్నత పదవులలో మూడు ప్రాంతాల వారికి నిష్పాక్షిక ప్రాతినిధ్యం ఉండేలా చూడటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిని, కొనసాగించడం ఎంతో ముఖ్యం. నిజానికి ఇటువంటి ప్రయత్నాలను రాష్ట్ర సివిల్/ పోలీసు సర్వీసు అధికారుల స్థాయినుండి ప్రారంభించాల్సి వుంది. కోర్టులో న్యాయాధికారులు/ స్టాండింగ్ కౌన్సిల్ కోసం ఈ విషయంలో ఇటీవల ప్రక్రియ తెలంగాణ న్యాయవాదులలో సంతృప్తి కలిగించదని కమిటీ గమనించింది. ప్రాంతీయ వివక్షలు తరచుగా తలెత్తుతున్న ప్రాంతంలో అట్టి విధానం లాంఛన ప్రాయంగా మాత్రమే కాకుండా, ప్రభుత్వ నామినీలు నియమితులయ్యే అన్ని కార్యనిర్వాహక, ఇతర వర్తక, వృత్తి సంబంధ సంస్థలలో సామరస్య పరిస్థితులను ప్రోత్సహించడంలో దోహదకారిగా ఉంటుంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, సాధ్యమైనంత వరకు సమతుల్య పద్ధతిలో ప్రాంధీయ ప్రాతినిధ్యాన్ని కల్పించాల్సిన అవసరాన్ని మరీ ముఖ్యంగా ప్రస్తుత భావోద్వేగ సందర్భాలు, పరిస్థితులలో పేర్కొనవలసిన అవసరం లేదు.

5.32.03 అందువల్ల ప్రభుత్వ ఉద్యోగాలలో తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తుల రక్షణ కోసం ఏదేని అదనపు పరిపాలనాత్మక వ్యవస్థను కలిగి వుండడం వాస్తవంగా అవసరం లేదని మేము సూచిస్తున్నాము. అయినప్పటికీ, ప్రస్తుతమున్న రక్షణ చర్యలను నవీకరించిన పద్ధతులలో అమలు చేయాలి.  త ఐదు సంవత్సరాలుగా ఉపాధి అంశాలకు సంబంధించి తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించి తీసుకున్న చర్యల పట్ల తెలంగాణ ఉద్యోగుల నుంచి సానుకూల వైఖరిని కమిటీ